అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శనివారం 11 మార్చి 2023

కంటి వెలుగును కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమం, అధికారుల పనితీరును అడిగి తెలుసుకు న్నారు. అధికారులు సమన్వయంతో కంటివెలుగును విజయవంతంగా కొనసాగించాలని అన్నా రు. డాక్టర్ చంద్రకాంత్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ రాజకుమార్, ఆరోగ్య శాఖ హెచ్‌వి నీరజ, ఏఎన్ఎం రాజక్క, శకుంతల సుజాత, హెల్త్ అసిస్టెంట్ జంపయ్య, ఆప్తాలమిక్ సురేష్, అమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రగతిపథంలో నియోజకవర్గం ఆదర్శం

- జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ మారపాక రవి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రతీ గడపకు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సారథ్యంలో ఉమ్మడి జిల్లాలోనే ప్రగతి పథంలో నియోజక వర్గం ఆదర్శంగా ఉందని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ మారపాక రవి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం కేసీఆర్ చిత్రపటానికి మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... ప్రజలతో మమేకమై, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీ పేదవాడికి చేరవేసే యజ్ఞంలో అలుపెరుగని కృషి చేస్తున్నాడని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేస్తూ, కేసీఆర్ పాలన దక్షతను ప్రకటిస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పలు ప్రజాయోగ్యమైన పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ కు ప్రజలు రుణపడి ఉండాలని కోరారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశం మొత్తం రావాలంటే దేశంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. నిన్నటి కేబినెట్ సమావేశంలో సీఎం కేసీఆర్ దళితుల పక్షపాతిగా నియోజకవర్గానికి 1100 దళితబంధు, 75గజాల ఖాళీ స్థలం కలిగిన ఇండ్లులేని నిరుపేదలకు 3వేల ఇండ్లు ప్రకటించడంపట్ల ప్రజలు హర్షిస్తున్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాజయ్యను ఐదోసారి గెలిపించేందుకు ప్రజలు కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, పీఆర్‌ఓ మహేందర్ రెడ్డి, ఎంపీపీలు బొమ్మిశెట్టి సరితాబాలారాజు, రడపాక సుదర్శన్, ఏఎంసీ గుజ్జరి రాజు, డైరెక్టర్లు శ్యాం, రంగు హరీష్, రాజన్ బాబు, సరిత, ఎంపీటీసీలు దయాకర్, గుర్రం రాజు, శంకర్, ఏసుబాబు, దేవయ్య, శ్రీను, యూత్ నాయకులు ఎం.ప్రసాద్, గుండె మల్లేష్, అశోక్, గాదె రాజు, వినయ్, నరేందర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

'స్టేషన్'లో ఏం జరుగుతోంది ?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది ? అనే ప్రశ్న ప్రస్తుతం అందరి మదిని తొలుస్తోంది. కొన్నేండ్లుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యపై వరుసగా లైంగిక ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో వాస్తవమెంత.. రాజకీయమెంత అనేది చర్చగా మారింది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్‌లో రెండు వర్గాలు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వర్గాలుగా ఉన్న విషయం విధితమే. ఈ క్రమంలో 'తాటికొండ'పై అనేక ఏండ్లుగా ఇలాంటి లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం పార్టీలో, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడం పరిపాటిగా మారాయి. తాజాగా ధర్మసాగర్ మండలం జానకీపురం సర్పంచ్ కుర్సపల్లి నవ్య ఎమ్మెల్యేపై సంచలన ఆరోపణలు చేయడం మరోమారు చర్చకు దారితీసింది.

జానకీపురం సర్పంచ్ నవ్య ఎమ్మెల్యే లైంగికంగా వేధిస్తున్నాడని బహిరంగంగా ప్రకటించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో మాజీ డిప్యూటీ సిఎంలు కడియం శ్రీహరి, డాక్టర్ తాటికొండ రాజయ్యల మధ్య రాజకీయ వైరం ఉంది. ఈ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం వీరిద్దరూ తీవ్రంగా పోటీపడుతున్నారు. గత ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం 'కడియం' తీవ్రంగా ప్రయత్నించారు. సీఎం కేసీఆర్ పార్టీ టికెట్‌ను 'తాటికొండ'కు ఇచ్చి ఆయన గెలుపునకు పని చేయాలని ఆదేశించడంతో 'కడియం' పూర్తిస్థాయిలో కృషి చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం 'కడియం' తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ నవ్య 'తాటికొండ'పై చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. సర్పంచ్ నవ్య భర్త ప్రవీణ్ కడియం శ్రీహరి అనుచరుడు కావడం గమనార్హం. ఎమ్మెల్యే రాజయ్యపై వస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ అధిష్టానం ఏనాడు జోక్యం చేసుకున్న దాఖలాల్లేవు. ఎమ్మెల్యేను మందలించినట్లు ప్రచారం జరగలేదు. ఆరోపణలను రాజకీయ కోణంలోనే చూస్తుందా ? అన్న ప్రచారం జరుగుతోంది. గతంలో నియోజకవర్గంలో ఓ మహిళతో ఎమ్మెల్యే 'తాటికొండ' ఫోన్‌లో అసభ్య సంభాషణ బహిర్గతమైన విషయం విదితమే. వరుస ఆరోపణల నేపథ్యంలో ఎమ్మెల్యే రాజయ్య తన రాజకీయ ప్రత్యర్థి కడియం శ్రీహరి వెనుకుండి చేయిస్తున్నారని పార్టీ అధిష్టానానికి నివేదిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారంలో ఉంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దళిత సర్పంచ్ కుర్సపల్లి నవ్య ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది.



వాస్తవమా..? రాజకీయమా..?



ఎమ్మెల్యే రాజయ్య వ్యవహారశైలిపై డిప్యూటీ సిఎంగా వున్నప్పటి నుండి కూడా ఆయనపై లైంగిక వేధింపుల ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో డిప్యూటీ సిఎం పదవి నుండి ఆయన్ను బర్తరఫ్ చేసినట్లు ఆరోజుల్లో ప్రచారం జరిగింది. నాటి నుండి నేటి వరకు తరుచూ లైంగిక ఆరోపణలు, ఆయన అసభ్య ప్రవర్తన చర్చనీయాంశంగా మా రుతూనే వున్నాయి. ఇదిలావుంటే తాజాగా జానకీపురం సర్పంచ్ ఆరోపణలు మరోమారు 'తాటికొండ'ను రాజ కీయ వివాదంలో ముంచాయి. అలాగే వచ్చే శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ నాదంటే నాదనే ధీమాతో ఇద్దరు నేతలుండడం, తరుచూ ఈ ఆరో పణలు రావడం గమనార్హం. ఈ ఆరోపణలు వాస్తవమా ? కాదా ? రాజకీయ కోణంలో జరుగుతున్నాయా ? అని తేల్చడంలో పార్టీ అధిష్టానం ఎందుకు ప్రేక్షకపాత్ర పోషి స్తుందో అర్థం కాని పరిస్థితి. ఈ వ్యవహారంపై వాస్తవాలు తేల్చి కుట్ర అని తేలితే ఇందుకు బాధ్యులెవరనేది తేల్చి చర్యలు తీసుకోవాలని, వాస్తవమైతే ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలని రాజకీయ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు. పరిస్థితిని తేల్చకుండా కొనసాగిస్తే బీఆర్ఎస్‌కు ఇబ్బందికరమేనని విశ్లేషులు చెబుతున్నారు.



ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన

నవతెలంగాణ- హన్మకొండ

హనుమకొండ న్యూ శాయంపేట లోని దొనగుట్ట శ్రీ త్రివేదాద్రి సంతోష లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ముముక్షుజన మహా పీఠాధిపతులు సీతారాం గురుదేవులు ఆదర్శంలో శుక్రవారం విగ్రహాల ప్రతిష్ట చేపట్టారు. మహా కుంభాభిషేకం, ధ్వజస్తంభ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రంధి సూర్యనారాయణ, సత్యవతి, వేల్పుల మోహన్‌రావు, అనసూయ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్య అతిథిలుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, స్థానిక కార్పొరేటర్ మామిళ్ల రాజు దంపతులు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి అరుణ శివశంకర్ ,జులైవాడ కార్పొరేటర్ ఏనుగుల రాంప్రసాద్ తదితరులు హాజరై మాట్లాడారు. దేవస్థానాల అభివద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో దొనగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

శాంతికి నిదర్శనం ఫాతిమా మాత ఉత్సవాలు

- నేటి నుండి ఉత్సవాలు ప్రారంభం


నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం ఫాతిమానగర్‌లోని కెథడ్రల్ చర్చిలో ప్రతి సంవ త్సరం నిర్వహించే ఫాతిమాత ఉత్సవాలు శాంతికి నిదర్శనమని వరంగల్ పీఠం ఛాన్సలర్ ఫాదర్ కె జోసెఫ్ అన్నారు. 2023 ఫాతిమా మాత ఉత్స వాలను మార్చి 11, 12, 13 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహిస్తుండగా శుక్రవారం కాజీపేట మీడియా పాయింట్‌లో ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను చర్చి కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా వరంగల్ పీఠం ఛాన్సర్ ఫాదర్ కే జోసెఫ్, కేథాడ్రల్ చర్చ్ విచారణ గురువు ఫాదర్ మర్రెడ్డి, ఫాదర్ అను కిరణ్ హాజరై మాట్లాడారు. 70 వసంతాలుగా ఓరుగల్లు పీఠం పరిధి ఫాతిమా మాత ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు తెలి పారు. వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుమల బాల సందేశాన్ని ఫోన్ ద్వారా అందించినట్లు తెలిపారు. ఫాతిమా మాత ప్రార్థనతో ఫాదర్ కొలంబో స్థాపించిన మెడికేర్ వైద్య కళాశాలకు ప్రభుత్వ పరమైన అన్ని అనుమతులు రావడం సంతోషంగా ఉందన్నారు.మార్చి 11,12,13 తేదీల్లో జరుగుతున్న ఫాతిమా మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్ పీఠాధిపతులు మహ పూజ్య ప్రిన్స్ ఆంథో నిచే సమష్టి కతజ్ఞతా బలి అర్పణ ఉంటుందన్నారు. ఫాతిమా నగర్ పుర వీధుల్లో ఫాతిమా మాత స్వరూపాన్ని ఊరేగించడం ఆరవాయితీగా వస్తుం దన్నారు. మార్చి 3న ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 11 12 13 తేదీ లలో చర్చి ఆవరణలో ఫాతిమా మాత ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. 25 సంవత్సరాలు కుటుంబ జీవితాన్ని గడిపిన భార్యాభర్తలను సన్మానించడం, వద్ధులకు సహాయాన్ని అందించడం లాంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఫాతిమా కెథిడ్రల్ కౌన్సిల్ ప్రెసిడెంట్ బి.దయాసాగర్, ఆర్ రాజ్ మోహన్ రావు, డాక్టర్ అరూరి రమేష్ ,ఫాదర్ క్రుపా రావు, జీ సుధీర్, శౌరీలు ,టిక్కు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీకి చాకలి ఐలమ్మ నగర్‌గా నామకరణం సార్థకం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలోని 3వ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఐదు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న పోరాట కేంద్రానికి తెలంగాణ రైతన్న సాహిత పోరాట యోధురాలు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ నగర్‌గా నామకరణం సరైనదని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల జనరల్ బాడీ సమావేశం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐదు సంవత్సరాల కాలంగా నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని 2012- 13లో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చి స్థలం చూపించడం విస్మరించిందన్నారు. ఇల్లు లేని వారిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుర్తించి పట్టాలు ఇచ్చిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని దశలవారీగా పోరాటాలు నిర్వహించిందన్నారు పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకొని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి ,పొత్కనూరి ఉపేందర్, సుంచు విజేందర్ ఇందిరమ్మ ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు కల్యాణ లింగం, రామవత్ మీట్యా నాయక్, బాల్న వెంకట మల్లయ్య, భాషాపాక విష్ణు, ఎర్ర రజిత, ముషిపట్ల జయ, ఎండీ గౌసియ, పొన్నాల ఉమ దామెర అబ్రహం లింకన్, ఎనుగుల కమల తదితరులు పాల్గొన్నారు.

మూడేండ్లుగా జాడలేని పంట నష్ట పరిహారం

- ఆందోళనలో బాధితులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వర్షం రైతన్నల ఆశలపై నీళ్లు చల్లుతోంది.అధిక వర్షాలతో పెట్టుబడి ఎక్కువుతుండగా అదనపు శ్రమ తప్పడం లేదు.ఏటా మండలంలో లక్షల నష్టం జరుగుతుండగా ప్రభుత్వం నుంచి సాయం కరువైంది. 2021-22 ఖరీఫ్ ప్రారంభంలోనే వారం రోజులూ వర్షం దంచికొట్టి నాలుగైదు రోజులు వర్షం కర్ఫ్యూ విధించినట్టయింది. మూడేళ్ళుగా వరసగా పంటలు ప్రారంభంలో లేదా పంట చేతికొచ్చే సమయంలో ప్రకతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 2021 ఆగస్టులో భారీ వర్షాలి కురిసాయి, ఇందుకు తోడు మిడ్ మానేరు ఎల్ఎండి గేట్లు ఎత్తివేయడంతో మండలంలో మానేరు పరివాహక ప్రాంతాలైన తాడిచెర్ల, మల్లారం,కుంభంపల్లి, కొయ్యూర్, వల్లెంకుంట, కొండంపేట, ఇప్పలపల్లి, పివినగర్ గ్రామాల్లో వరద ముంపునకు 3,456 ఎకరాల్లో ఇసుక మేటలు, ఒర్రెలు పెట్టి వరి పంటలు, వరద తాకిడికి 50 ట్రాన్స్ పార్మర్లు,వందకు పైగా మోటార్లు కొట్టుకపోయి రూ.4.78 కోట్లు రైతులు నష్టపోయారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అప్పటి భూపాలపల్లి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, రెవెన్యూ వ్యవసాయ అధికారులు పోటాపోటీగా పర్యటనలు చేశారు. సర్వేలు నిర్వహించారు. బాధిత రైతుల నివేదికలు తయారు చేసి సంబంధించిన ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి పంపారు.ఇంతవరకు బాగానే నేటికి పైసా పరిహారం అందలేదు. దీనికి ముందు 2020 సంవత్సరంలో వరి, పత్తి,మిర్చి,మామిడి పంటలు అప్పోసప్పో చేసి మొదటి నుంచి పసిపాపల కాపాడుకున్న పంటలు చేతికొచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపానికి 2.780 ఎకరాల్లో పంటలు దెబ్బతిని



రైతులకు రూ.1.45 కోట్లు నష్టపోయారు. వాటి పరిహారం దేవుడెరుగు. ఈ సంవత్సరం పంటలు ప్రారంభంలోనే బారి వర్షాలకు ఇప్పటికే వరి నారు మళ్లు 1500 ఎకరాలు, పత్తి 1650 ఎకరాల్లో నష్టం జరిగిందని మండల వ్యవసాయ అధికారులు తెలిపారు. అయితే రూ.ఎన్ని లక్షల నష్టం వాటిల్లిందనేది అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాలు ఇలాగే మరో రెండు రోజులు కురిస్తే ఇంకా పత్తి, నారుమల్లు పంటల నష్టం పెరిగే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

మూడేళ్ళుగా పంట నష్టపరిహారం అందకపోవడం, పంటల కోసం తెచ్చిన అప్పులు పెరిగిపోవడంతో రైతులకు బారమై ఆత్మహత్యలే చరణ్యమని అంటున్నారు. గత రెండేళ్ల నష్టపరిహారం అందని ద్రాక్షగానే మిగిలింది. కనీసం ఈ సంవత్సరంలో జరిగిన పంట నష్టపరిహారమైన ప్రభుత్వం అందించాలని, లేదంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని మండల రైతులు వాపోతున్నారు. గత రెండేళ్లలో ఇంటి గోడలు, ఇండ్లు 148 దెబ్బతింటే ఈ సంవత్సరం ఇప్పటికే అధికారుల లెక్కల ప్రకారం 166 ఇండ్లు నెలమట్టమైనట్లు రెవెన్యూ, పంచాయతీ అధికారులు తెలిపారు. అయితే రెండేళ్ల క్రితం దెబ్బతిన్న ఇండ్లకు నష్టపరిహారం అందని ద్రాక్షగానే మిగిలింది. ఈ సంవత్సరం దెబ్బతిన్న ఇండ్లకైనా నష్టపరిహారం ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు. మూడు సంవత్సరాలు పంట నష్టపరిహారం అందకపోవడంతో రైతులు బోరున విలపిస్తున్నారు.వాస్తవానికి పంట నష్టం జరిగిన తదుపరి కేంద్ర బందాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. వర్షం పడిన వారం రోజుల అనంతరం సదరు బృందాలు పరిశీలించాల్సి ఉంటుంది. మూ డేండ్లుగా జిల్లాలోనే కాకుండా మండలంలో ఆ ఛాయలే లేవు. గతంలో ఇతర జిల్లాల్లో పరిదిలించిన కేంద్ర బందం భూపాలపల్లి జిల్లాకు రాలేదు. మూడేళ్ళుగా పంట నష్టపరిహారం జరుగుతున్న ప్రభుత్వాలు పట్టనట్టే వ్యవహరిస్తున్నాయి.

పంట నష్టపరిహారం అందించాలి



గత మూడేళ్ళుగా అకాల వర్షాలు,మానేరు ముంపునకు రైతులు వరి, పత్తి,మిర్చి, మామిడి పంటలు వేలాది ఎకరాల్లో కోట్లల్లో నష్టపోతున్నారు. ఆయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయి.ఈ సంవత్సరంలో కొండంపేట రెవెన్యూ శివారులో వాగు ఉధతికి 20 ఎకరాల్లో వరి దెబ్బతిని,ఇసుక మేటలు పెట్టాయని బాధిత రైతులు మెదరి స్వామి,లౌడ్యా నరసింహ నాయక్,రెఖ్య నాయక్,భూక్య కుమార్,లాల్ నాయక్, రాజబాబు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరసి పంట నష్టాలపై అధికార బందాలతో సర్వేలు, అంచనా వేసి రైతులకు పంట నష్టపరిహారం అందించాలని వల్లె%శీ%కుంట ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు.



ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరచి చైతన్య పరచడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు జాతాలు నిర్వహిస్తున్నదని, జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వేజెళ్ళ సైదులురావు భవనంలో నిడికొండ చంటి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం మీద దాడి జరుగుతున్నదని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని అన్నారు. విభజన చట్టంలో పొందుపరిచినట్టు బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, కాజీపేటలో రైల్వే కోర్చ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ తదితర హామీలు తుంగలో తొక్కారన్నారు. వివిధ రంగాలతో సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ ఈ ప్రాంత ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్నారు. దీనిపట్ల మహబాద్, ములుగు, భద్రాచలం జిల్లాలోని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని అన్నారు. గిరిజనులలో ఎస్టీ రిజర్వేషన్లపై గందరగోళం సష్టిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి హామీలు అమలు చేయాలన్నారు. మార్చి 17న హన్మకొండలో ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని, జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు వల్లాల వెంకన్న, ఎస్కే యాకూబ్, కదారి విజయ, జే శ్రీను, ఎన్ మోహన్, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం వైఖరితో కార్మికులకు అన్యాయం

- సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

11వ వేతన ఒప్పందంలో 19శాతం చెల్లింపునకు ఆమోదం పొందినా కేంద్ర ప్రభుత్వం డీపీఈ గైడ్లైన్స్ పేరుతో కోల్ ఇండియాలో పెండింగ్ ఉండడంతో జేబీసీసీఐలో అగ్రిమెంట్ కాకపోవడంతో కార్మికులకు కేంద్ర వైఖరితో తీవ్ర నష్టం కలుగుతున్నదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్‌లో బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎన్‌టియుసిలో ఉన్న రెండు వర్గాల గొడవ కారణంగా జేబీ సీసీఐ చర్చలకు రాకపోవడం కారణాలుగా చూపడం సరి కాదన్నారు. వారి గొడవను కూడా కోర్టు సంజీవరెడ్డికి అనుకూలంగా తీర్పునిచ్చిందని తెలిపారు. తాత్సారం చేయకుండా వెంటనే 11వ వేతన ఒప్పందం అంశాలను అగ్రిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు.



ఈనెల 13న కార్మిక సంఘం ఎన్నికల విషయమై డిప్యూటీ సీఎల్సీ అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించిందని తెలిపారు. కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా రెండు సంవత్సరాలు కొనసాగాల్సింది ఐదు సంవత్సరాలు దాటిందని, సింగరేణిలో కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు నిర్వహించే ముందు సిఐటియు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఆర్టీసీలో కొనసాగుతున్న విధంగా రెండు ఓట్ల పద్ధతిని, కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ను అమలు చేయాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా 42 వేల మంది పర్మినెంట్ కార్మికులు ఉండగా, 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని, వారికి కూడా ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో మూడు రోజుల సమ్మె సందర్భంగా 6 సంఘాలు కలిసి 19.4.2022న పేర్ల మార్పిడి తదితర అంశాలపై అగ్రిమెంట్ చేశామని, దానిని నేటి వరకు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఎన్నికల కంటే ముందే అన్ని అంశాలపై స్పష్టతనివ్వాలని అన్నారు. కార్మికులకు సీఎం కేసీఆర్ సొంతింటి పథకం అమలు చేస్తానని హామీ ఇచ్చి మభ్యపెడుతున్నారని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా 49 వేల 500ల క్వార్టర్లు ఉన్నాయని, కార్మికులు కేవలం 42 వేల మంది మాత్రమే ఉండగా మిగిలిన క్వార్టర్లను రాజకీయ, కార్మిక నాయకులు అన్యాక్రాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు. క్వార్టర్లను పర్మినెంట్‌గా వారికి అప్పగించాలని, మిగతా క్వార్టర్లను రిటైర్డ్ కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని అన్నారు. గతంలో నిర్మించిన పాత సింగిల్ బెడ్ రూమ్ క్వార్టర్ల స్థానంలో డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్లను నిర్మించివ్వాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఆక్రమణలు గురైన 12,000 ఎకరాల ఖాళీ స్థలాన్ని అర్హులైన సింగరేణి కార్మికులకు కేటాయించాలన్నారు. ఈ అంశాలపై స్పష్టతనిచ్చాకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఏరియా లోని కేటికే-5,ఏరియా ఆసుపత్రిలో మొదటి షిఫ్టులో, కేఎల్పి గనిలో సెకండ్ షిఫ్టులో గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. సంఘం భూపాలపల్లి బ్రాంచ్ అధ్యక్షులు వంగాల రామస్వామి, కోశాధికారి తోట రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




రాష్ట్రంలో నిరంకుశ రాక్షస పాలన : పొన్నాల

నవతెలంగాణ-నర్మెట్ట

రాష్ట్రంలో నిరంకుశ రాక్షస పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం జనగామ నియోజకవర్గంలోని నర్మెట్ట మండలంలో బొమ్మకుర్, నర్మెట్ట ఇప్పలగడ్డ ఆగాపేట మన్సింగ్‌తండా గండిరామారంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని పొన్నాల లక్ష్మయ్య ప్రారంభించి మాట్లాడారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో జనగామ నియోజకవర్గంలో కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని అన్నారు. కాంగ్రెస్ హయాంలో నర్మెట్ట మండలంలో ఉన్న రిజర్వాయర్లను నిండుకుండలా నింపి మూడు పంటలకు నీళ్లు అందించిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. దేశంలో రాహుల్‌గాంధీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. స్థానికేతరుడైన ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని జనగామ ప్రాంత ప్రజలు రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ఎమ్మెల్యే పదవులు అమ్ముకుంటూ నియోజకవర్గంలోని అధికారుల పోస్టింగులను డబ్బులు దండుకుంటూ జనగామ ప్రాంతాన్ని అప్రతిష్ట పాలుచేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ముత్తిరెడ్డికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగిటి అంజయ్య, నియోజక వర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, జిల్లా ఓబీసి ప్రెసిడెంట్ ప్రవీణ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బొడికె ఇందిర, మాజీ కౌన్సిల్సర్, జనగామ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఫరీదుల యాదయ్య, నియోజక వర్గ యూత్ ఇన్‌చార్జి యాట క్రాంతికుమార్, జనగామ టౌన్ యూత్ అధ్యక్షుడు మజీద్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

టీజీవో భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా టీజీవో భవన నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. మంత్రి, టీజీవో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ సూచనల మేరకు జయశంకర్ జిల్లా కలెక్టర్ 10 గుంటల ప్రభుత్వ స్థలం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవన్ నిర్మాణంనకు కేటాయించారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి రూ.10 లక్షలు, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రూ.10 లక్షలు సమకూర్చగా భవన నిర్మాణ పనుల ను ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కె సామ్యూల్ మాట్లాడుతూ చైర్మన్, మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మమత, సత్యనారాయణ సహకారంతో భవన నిర్మా ణాన్ని త్వరలో పూర్తి చేసేందరు ప్రయత్నిస్తామని అన్నారు. జిల్లాలోని గేజిటెడ్ అధికారులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది ఆంజనేయులు, కోశాధికారి ఇక్బాల్, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, రాజేష్ కుమార్, భూపాలపల్లి జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు టి శైలజ, కార్యవర్గ సభ్యులు అజహర్ షరీఫ్, జగన్మోహన్ రెడ్డి, సునీత, రాజయ్య, అనిల్ కుమార్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

- సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర బీజేపీ ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దామెర కిరణ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బంధు సాయిలు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం లో మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. దేశంలో మహిళలు స్వేచ్ఛగా, హక్కులు కలిగివున్నది మహాతల్లి సావిత్రి బాయి పూలే దంపతులు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ద్వారానే హక్కులు వచ్చాయని అన్నారు. నేటి సమాజంలో వివిధ రకాల హోదాల్లో అన్ని ఒడిడుకులను ఎదుర్కొని సమ సమాజ నిర్మాణానికి పట్టుగొమ్మలుగా మహిళలు నిలుస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివద్ధికి దోహద పడటం లేదన్నారు. నేటి కి మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయన్నారు. బీజేపీ పాలనలో మహిళలు స్వేచ్ఛగా బతుకే పరిస్థితి లేదని అన్నారు. విదేశాలలో జరగని దాడులు భారతదేశంలో జరుగుతున్నాయంటే కారణం కేంద్ర ప్రభుత్వ పాలనేనని మండిపడ్డారు. రాష్ట్రంలోనూ ఇదే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. డాక్టర్ ప్రీతి లాంటి హత్యలే నిదర్శనం అన్నారు. మహిళలందరూ సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెన్నూరు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు మల్లన్న ,శ్రీకాంత్,దేవేందర్,పార్టీ సభ్యులు శ్రవణ్ , రవి రమేష్, పొలం రాజేందర్,సుజాత, స్వర్ణలత,నరేందర్ తదితరుల పాల్గొన్నారు.



శ్రీగిరి మణికంఠ మందిర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలో శ్రీగిరి మణికంఠ మందిర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం. పూజా కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. స్థానికులు డాక్టర్ పిఎంకె గాంధీ స్వీయ నిర్మాణంలో ఈ మందిరాన్ని వేద పండితులతో ప్రారంభించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై పూజలు చేసి డాక్టర్ పిఎంకె గాంధీని అభినందించారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి గోవిందనాయక్ హాజరై విగ్రహాలను వీక్షించి నిర్వాహకులకు అభినందించారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



2

జయశంకర్-భూపాలపల్లి, ములుగు, జనగామ

శనివారం 11 మార్చి 2023

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం సాయంత్రం మహాదేవపూర్ ఎస్సైభవాని సేన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అను మానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహన పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. లేదంటే జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట సీఆర్పిఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

సామాజిక విప్లవకారిని సావిత్రిబాయి పూలే : కేవీపీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి



సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పాత ఎర్ర చెరువు గుడిసెలు వేసుకున్న ప్రాంతంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా దేవేందర్ హాజరై మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అట్టడుగు వర్గాల మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు సాధించిందని గుర్తు చేశారు. దేశంలో నాటి కటుబాట్లను బ్రాహ్మణవాద సంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా 1848 మే 12న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించిందన్నారు. నాలుగు సంవత్సరాల లోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలను ప్రారంభించి ఉచిత విద్యను అందించిందన్నారు. మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవ మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించిందన్నారు. అగ్రవర్ణ దురహంకరణపు కుల నిచ్చనమెట్ల వ్యవస్తను బాల్యవివాహాలకు మూఢ నమ్మకాలు, సతీసహ గమనానికి తదితర వాటికి వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. నేడు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రోజురోజుకు హత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు చట్టసభలో రిజర్వేషన్లు ఇవ్వడం లేదని, నేటి కేంద్ర ప్రభుత్వం స్త్రీలకు విద్య హక్కు అవసరం లేదని మనువాదం బోధిస్తున్నదన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ బజరంగ దళ్ వంటి సంస్థలు మనువాదాన్ని పెంచిపోషిస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టాన్ని ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగం రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కళ్యాణి, శివాని, భాగ్య, స్రవంతి ,లావణ్య, నీలిమ, సుజాత, వసుంధర ,శ్రీధర్ ,డివైఎఫ్ఐ నాయకులు ఆత్మూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలల హక్కుల కోసం పూలే పోరాటం

నవతెలంగాణ-పాలకుర్తి



సమాజంలోని మహిళల విద్యాభివృద్ధితో పాటు హక్కుల సాధన కోసం సావిత్రిబాయి పూలే పోరాటం చేసిందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్నతో కలిసి శేఖర్ మాట్లాడారు. సావిత్రిబాయి పూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకుని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళల విద్యాభివద్ధి కోసం కషిచేసిన తొలి తరం మహిళ ఉద్యమకారని సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. నేటికీ మహిళలపై దాడులు అత్యాచారాలు కొనసాగుతున్నాయని, సంఘటిత, అసంఘటిత రంగాల్లోని మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మనుధర్మాన్ని తీసుకువచ్చి మహిళలను మళ్లీ వంటగదిలకే పరిమితం చేయాలని చూస్తుందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న మహిళల హక్కులు నిర్వీర్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల నాయకులు కాకర్ల రమేష్, కుమార్, ఉప్పలయ్య బాబు, సోమన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గ్రీన్‌వుడ్ వార్షికోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో గ్రీన్ వుడ్ ప్రైవేట్ పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మండలానికి, వారివారి గ్రామాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలవాలని అన్నారు. పాఠశాలలో డిజిటల్ తరగతుల నిర్వహణపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని అడిగితెలుసుకున్నారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామంలో ఇంత ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం సంతోషకరమన్నారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయ్, సిఐ టి కిరణ్, సర్పంచి శ్రీపతి బాపు, సహకార బ్యాంకు చైర్మన్ సల్ల తిరుపతిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్, పాఠశాల కరెస్పాండెంట్ చీరల శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాసరెడ్డి డైరెక్టర్ రాజకుమార్, కాటారం ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ కార్తికరావు విద్యానికేతన్ వెంకటేశ్వరగౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కనీస వసతులు కల్పించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోనీ ఇందిరమ్మ కాలనీలో కనీస వసతులు కల్పించాలని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మరేదీ వినోద్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పురపాలక సంఘం మేనేజర్ రాములకు పలు డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణపురం 5వ వార్డు ప్రజలకు కనీసం నడవడానికి రోడ్డు వసతి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. డ్రైనేజ్ వసతి లేక మురుగు నీరు రోడ్డు పైకి వచ్చి బురదగా మారి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. దోమలు ఎక్కువై చిన్న పిల్లలు రోగాల బారిన పడుతున్నారన్నారు. జనగామ మునిసిపల్ కమిషనర్ ఈ విషయం పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జనగామ పట్టణ అధ్యక్షులు వలబోజు కళ్యాణ్, నాయకులు దడిగే సందీప్, మిట్యానాయక్, భాశపాక విష్ణు, కోయల్కర్ సాయి, సురేష్ నాయక్ పంతుల సురేష్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగేదాక పోరాటం ఆగదు

కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్యగౌడ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కల్లుగీత కార్మికులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటం ఆగదని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య హెచ్చరించారు. మండలంలోని శివునిపల్లి గ్రామంలో అక్రమంగా నరికి కాల్చిన తాటి, ఈత చెట్లను శుక్రవారం క్షేత్రస్థాయిలో గ్రామ గౌడ సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శివునిపల్లి కుంట సమీపంలో తాటి, ఈత చెట్లను అక్రమంగా నరికి కల్లుగీత కార్మికుల ఉపాధి కోల్పోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లేక గీతా వృత్తిని నమ్ముకొని బతుకుతున్న కార్మికులు తాటి, ఈత చెట్లు కోల్పోయేసరికి ఉన్న ఉపాధి కరువైందని అన్నారు. గీతా కార్మికులకు సరైన న్యాయం జరిగే వరకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించకపోతే, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ తహసిల్దార్‌ను కలిసి వినతి పత్రం అందించి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సొసైటీ సభ్యులు వంగ శ్రీనివాస్, వంగ యాదగిరి, వంగ వేణు, నారాయణ, కుమార్, ప్రభాకర్, సురేష్, తిరుపతి గౌడ్, ఎల్లా గౌడ్, పల్లె అశోక్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుర్ల వెంకన్న జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రేగొండ



తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమీషన్ చైర్మన్ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు 54వ జన్మదినాన్ని పురస్క రించుకుని శుక్రవారం రేగొండ మండల కేంద్రంలో ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వంచనగిరి వీరేశం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా రైతుబంధు కన్వీనర్ ఇంగె మహేందర్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రేగొండ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వాడికారి కిషన్ రావు,డేగమ్ శ్రీనివాస్, సందేసారి శ్యామ్‌రావు, అంబీర్, రవిందర్, నర్సింగ రావు రాకేష్, రాజు, బాటీ రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

అంధత్వం నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యాక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూరు సర్పంచ్ సిద్ది లింగమూర్తి అన్నారు. మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ లో శుక్రవారం కంటి వెలుగు కార్యాక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ కంటి వెలుగు కార్యాక్రమాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య సిబ్బంది అందజేసే కంటి అద్దాలు, మందులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మమత, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వైద్య, ఐకెపి, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగుతో ప్రతీ ఇంటికి వెలుగు : సర్పంచ్ గూడెల్లి అశోక్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు పరీక్షలతో ప్రతి ఇంటికీ వెలుగులు నింపుతున్నదని కోమటిగూడెం సర్పంచ్ గూడెల్లి అశోక్ అన్నారు. మండల పరిధి కోమటిగూడెం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే రాజయ్య ఆదేశానుసారం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకుని దృష్టి లోపాన్ని సవరించుకోవాలన్నారు. గ్రామంలో సుమారు 15 రోజులపాటు కంటి పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, పంచాయితీ కార్యదర్శి ఎల్ సంతోష్, వార్డు సభ్యులు ఎల్ నర్సింహులు, మార్గం శోభ మల్లేష్, పనికెర రాజు, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కవిత దీక్షకు చల్లా సంఘీభావం

నవతెలంగాణ-కాటారం/మల్హర్‌రావు

మహిళ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలంటూ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టిన ఎంఎల్సీ కవిత కు రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చల్లా నారయణ రెడ్డి మాట్లాడుతూ కవిత దీక్ష కు పద్దెనిమిది పార్టీల నాయకులు మద్దతు పలకడం గర్వకారణం అన్నారు. బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన పోరాటం ఆగద న్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళు గడిచినా జనాభాలో సగం వరకు ఉన్న మహిళలకు 33 శాతం చట్ట సభల్లో రిజర్వేషన్ ఇవ్వాలని కొట్లాడితే ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మద్దతు ఇచ్చి అధికారంలోకి వచ్చినంక మరుగున పెట్టడం బీజేపీ ద్వంద నీతికి నిదర్శనం అన్నారు.

కాళేశ్వరంలో మొదటిసారి నూతన ఎంపీడీఓ పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్



ఎంపీడీఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రనాథ్ మొదటిసారిగా కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారిని శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎంపీడీవోను పట్టు వస్త్రాలతో సత్కరించారు. అనంతరం కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధి నర్సరీని, పలుగుల గ్రామపంచాయతీ పరిధి తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా ప్రాంగణం పనులు వారం రోజుల్లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం పలువుల గ్రామపంచాయతీలోని పల్లె ప్రకృవనం, నర్సరీలను సందర్శించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున నర్సరీలో పెంచే మొక్కలకు ఉదయం సాయంత్రం వేళలో వనసేవకుల ద్వారా నీటిని పట్టించాలన్నారు. మొక్కలు చనిపోకుండా గ్రామపంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించినారు. అనంతరం మద్దులపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన నర్సరీని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీఓ ప్రసాద్, ఈజీఎస్ ఏపీవో రమేష్, పలుగుల పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, కాలేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, సతీష్ తదితరులు ఉన్నారు

మహిళా ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎస్‌జిటియు(సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం) మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు శాగంటి శ్రీనివాస్ అధ్యక్షతన మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వేల్పుల ప్రభాకర్ హాజరై మాట్లాడారు. స్త్రీలు ఏ ప్రాంతంలోగౌరవించబడతారో ఆ ప్రాంతంలో దేవతలు నడయాడతారన్నారు. సమ సమాజ స్థాపనలో మహిళల పాత్ర అనిర్వచనీయమైనదని పేర్కొన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులైన మండల వైద్యాధికారి పోరండ్ల నాగరాణి, బి. వినోద ఎస్జిటి, ఎంపీపీఎస్ ఎల్లారెడ్డి పల్లె, బి. పద్మ ఎస్జిటి, ఎంపీపీఎస్ మొట్లపల్లి, డి. స్వర్ణలత ఎస్జిటి ఎంపీపీఎస్ ముల్కలపల్లి, సిహెచ్ అర్చన ఎస్జిటి ఎంపీపీఎస్ ఇప్పలపల్లి, ఎంపీపీఎస్ ఇసిపేట వారిని శాలువా కప్పి, మేమెంటో అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సామల రమేష్, వైద్య నరసింహ స్వామి, ఎస్ జి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల సదానందం,జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ విజేందర్, ఉపాధ్యాయులు రాజు, రవీందర్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



సీఎం కేసీఆర్ పాలనలో పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడుతున్న ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం ఎమ్మెల్యే రాజయ్య కల్పిస్తున్నట్లు జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండల బీఆర్ఎస్ మహిళా విభాగం మండల ప్రచార కార్యదర్శి వడ్లూరి మౌనిక జన్మదిన వేడుకలు ఆపార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అవకాశం వచ్చినప్పుడల్లా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పార్టీ పదవులు అందిస్తున్నారని అన్నారు. పార్టీ కోసం కష్టపడే పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, న్యాయం చేయడంలో ఎమ్మెల్యే గొప్ప మనసున్న నాయకుడని అన్నారు. ఇందులో భాగంగా మహిళలను తగు గౌరవం ఇస్తూ, ప్రోత్సహిస్తూ, నమ్మిన వారిని వమ్ము చేయకుండా పార్టీ పదవులు కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఏఎంసి డైరెక్టర్ చిగురు సరిత, మహిళా విభాగం పార్టీ నాయకులు నాగపురి పావని, కుందూరి జ్యోతి రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తహసీల్దార్ నిర్ణయాలు బేఖాతర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



తాసిల్దార్ నిర్ణయం తీసుకుని 24 గంటలు గడవక ముందే ఆ నిర్ణయాన్ని జెసిబి ట్రాక్టర్ యజమానులు బేఖాతర్ చేస్తున్నారు. శుక్రవారం జేసీబీలు, ట్రాక్టర్ల ద్వారా దుబ్బను తరలిస్తూ నవతెలంగాణ కెమెరాలకు చిక్కారు. అంతకుముందు రోజు తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అల్లం రాజకుమార్ జేసీబీ, ట్రాక్టర్ల యజమానులను పిలిపించి అనుమతి లేకుండా మట్టి మొరము తరలించవద్దని సూచించారు. తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, లేనట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్ణయం ప్రకటించి 24 గంటలు కాకముందే జెసిబి ట్రాక్టర్ యజమానులు ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ విషయమై రెవెన్యూ శాఖ నిఘా పెంచి పటిష్ట భద్రత ఏర్పాటు చేసుకోవాలని సాధారణ పౌరులు సూచిస్తున్నారు.

వనదేవతలను దర్శించుకున్న కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని మేడారంలో సమ్మక్క - సారలమ్మ వనదేవతలను ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య శుక్రవారం దర్శించుకున్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు, ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం కలెక్టర్ కృష్ణ ఆదిత్య కు ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సాలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన వసువు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, తాసిల్దార్ సురేష్, ప్రోటోకాల్ అధికారి బొప్ప సమ్మయ్య, ఎం ఆర్ ఐ సునీల్, సమ్మక్క పూజారి సిద్ధబోయిన మునిందర్, కొక్కెర కృష్ణయ్య, కాక సారయ్య పూజార్లు ఎండోమెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వంటగది నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో వంట గది నిర్మాణం కొరకు విరాళాలు అందించినట్లు ఆలయ కమిటీ శుక్రవారం తెలిపింది. తిప్పని కృష్ణమూర్తి దంపతులు రూ. 10000, కొత్తపల్లి గ్రామానికి చెందిన మార్త రమేష్ రూ. 10116 ప్రొఫైల్ మోడల్ స్కూల్ పాఠశాల యజమాన్యం రూ.5016 ఆలయ కమిటీ కీ అందించినట్లు తెలిపారు



కార్యకర్తలకు అండగా పొన్నాల

మండల ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

కార్యకర్తలకు అండగా పొన్నాల బాసరగా నిలుస్తారని మండల ఉపాధ్యక్షుడు గార్లపాడి మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం బసిరెడ్డిపల్లి గ్రామం లో కరెంట్ షాక్‌తో బండకింది నర్సింహులు మరణించగా వారి కుటుంబ సభ్యులను హత్ సే హత్ జోడో యాత్రలో కార్యక్రమం లో భాగంగా వారి కుటుంబ సభ్యులను కలిసి అండగా ఉంటానని టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మండల ఉపద్యక్షుడు గార్లపాటి మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందించారు శేఖర్, బాలమల్లు, కనకయ్య, అయిలయ్య, కర్ణకర్, కర్ణకార్ రెడ్డి, కర్నకర్, బుచ్చిరెడ్డి, వెంకటేష్, భాస్కర్, ఎల్లయ్య సాంబయ్య, అంజయ్య, చందు, నర్సింహులు, భిరయ్య, అయిలయ్య, రామయ్యా, తదితరులు పాల్గొన్నారు.



దేశానికి సేవ చేయడం గర్వకారణం


నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

మండల కేంద్రంలో ఫిట్ నెస్ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు దేశ సేవ చేయడం గర్వకారణమని అకాడమీ శిక్షకుడు రాజు అన్నారు. గతంలో శిక్షణ పొంది విద్యార్థులు శివప్రసాద్, ఓంకార్, వివేక్ ఆర్మీ ఎస్ ఫోర్స్ మెంట్, నేవీ శాఖల్లో, ఉద్యోగ అవకాశాల మేరకు శిక్షణ పొందుతున్నారని, కాగా అకాడమీకి తమ వంతు సాయంగా బాక్సింగ్, ఇతర వస్తువులు అందజేశారు. నూతన అడ్మిషన్స్ కూడా ప్రారంభమయ్యాయని, శిక్షణ పొందదలచిన వారు 8247742746లో సంప్రదించాలని కోరారు. మల్లేష్, రమేష్, అజయ్, రాజన్న రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

గోవులు పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని రంబోజీగూడెం గ్రామ పరిధి ఎర్రమట్టి తండాలో శుక్రవారం పరమేశ్వర ఆధ్వర్యంలో 10 మంది రైతులకు 20 గోవులను తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గాడిపల్లి రాజేశ్వర్, ఫెడరేషన్ ఆఫీస్ సూపర్డెంట్ దుర్గమ్మ రోజా, సర్పంచ్ సింగిరెడ్డి సరిత, గోశాల ప్రతినిధి అశోక్ పాల్గొన్నారు.



మహిళలను సన్మానం

తెలంగాణ గోశాల ఫెడరేషన్‌లి ప్రతినిధులు మహిళా దినోత్సవం సందర్భంగా నల్లకుంట తండా గ్రామ పరిధిలో ఆదర్శ డ్వాక్రా మహిళలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ ప్రతినిధులు శుక్రవారం శాలువా కప్పి సన్మానం చేశారు. సంఘం గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ స్త్రీలు లేనిది మనగడలేదని అన్నారు. మహిళలను గౌరవించడం అందరి బాధ్యత అన్నారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని గోరుకొత్తపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి రామ్ కుమార్ హాజరయ్యారు. సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాఠ్యాంశాలను బోధించడం అభినందనీయమని కొనియాడారు. సందర్భంగా డిఇఓ రాంకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇష్టంగా చదివి తమ గ్రామానికి, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. సమాజంలో అన్ని వత్తులలో కెల్లా ఉపాధ్యాయ వత్తి పవిత్రమైనదని అన్నారు. సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రఘుపతి రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజేందర్, ఉపాధ్యాయ బందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-జఫర్‌గడ్

శుక్రవారం మండల కేంద్రమైన ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల ఉపాధ్యాయులై పాఠాలను బోధించడం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిగా సంగ చరణ్ తేజ, హెచ్ ఎంగా నీలం శ్రావ్య, ఉపాధ్యాయులుగా హరీష్ , అఖిల్ , అయాన్ , అక్షర, అంజలీ, పిఈటీగా దీపక్ , అటెండర్ గా చరణ్ వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్ర మంలో పాఠశాల హెచ్ఎం సురేష్ మాట్లాడుతూ.. ఇ లాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అల వడడమే కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు ప్రేంచందర్, ప్రత్యేక ఆహ్వాని తులుగా వడ్డెగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు వసంత్ నాయక్ , సీఆర్పీ రమాదేవి పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినీలు ప్యారపు హేమ లకావత్ అఖిల ఎన్‌ఎంఎంఎస్ స్కాల ర్షిప్‌లకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పాయం శోభారాణి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఇటీవలే నిర్వహించిన 2023 ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ల ఎంట్రెన్స్ పరీక్షల్లో పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినీలు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థినీలకు సంవత్స రానికి రూ.12వేల చొప్పున 4 సంవత్సరాల పాటు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థినీలను సర్పంచ్ వీరమనేని యాకాంత రావు, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, ఉపాధ్యా యులు ఓరుగంటి రమేష్, ఎస్ఎంసి చైర్మన్ జీడి సమ్మయ్య ఉపాధ్యాయులు బలుగుల ఉప్పలయ్య, అన్నావజ్జుల నరసింహమూర్తి , గుగులోతు బలరాం నాయక్, రవి, విజయ్ కుమారి ,మాలతి, అశోక్ కుమార్ అభినందించారు.



ఎంపికైన గణపురం విద్యార్థులు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కందుకూరి సాయి ముఖేష్, బటికె కీర్తన, చింత నిప్పుల శ్రీనిధి, ఎంజేపల్లి రోహన్, నాగపురి సాయి శివాని. నేషనల్ మీన్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక అయినట్లు ప్రిన్సిపల్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి నాలుగు సంవత్సరాల పాటు, సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున స్కాలర్షిప్ అందిస్తామన్నారు. స్కాలర్ షిప్ కి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బందం అభినందించారు.







డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

నవతెలంగాణ-కాజీపేట

మద్యం సేవించి వాహనాలను నడుపుతూ డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిలో ఇద్దరికీ జైలు శిక్ష విధిం కాజీపేట ట్రాఫిక్ సిఐ రామకష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ పుష్పారెడ్డి ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనాలను పట్టుబడిన వారిని శుక్ర వారం కోర్టులో హాజరుపరచగా, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే.విద్యాసాగర్‌రావు ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్ష విధించగా, వారిని మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించడం జరిగింది. మరొక 12 మందికి రూ.24వేలు జరిమానా విధించడం జరిగింది అన్నారు.

నర్సరీ పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-చెన్నారావుపేట



నర్సరీపనులపై నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి కల్పన అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని అమీనాబాద్, జల్లి గ్రామ పంచాయతీలో ఎంపీడీవో భారతి ఆధ్వర్యంలో నర్సరీ, వైకుంఠధామం, సేగ్రిగేషన్ షెడ్లు, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కార్యదర్శులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్‌రాజ్, కార్యదర్శులు సురేష్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

సోమిడి యూపీహెచ్‌సీ కంటి వెలుగు శిబిరం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు .శుక్రవారం కాజీపేట పట్టణం సోమిడి యూపి హెచ్ పరిధిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాన్ని అకస్మికంగా ఆమె సందర్శించారు. రోగులకు అందుతున్న సేవల గురించి ఆరా తీసి వైద్య సిబ్బందిని అభినందించారు .వైద్య సిబ్బందికి కల్పిసిన వసతులగురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మానవులలో నేత్రాలు ప్రధానమైనవని అందరు నేత్ర పరీక్షలు చేసుకొని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోమిడి యూపీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధులత , క్యాంపు వైద్యులు డాక్టర్ మాధవి, సీఓ జ్యోతి, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో ప్రతిమ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 10 వరకు నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు శుక్రవారం నాటికి ముగిసినట్టు డైరెక్టర్ డాక్టర్ ప్రతీక్‌రావు తెలిపారు. ముగిసిన క్యాన్సర్ క్యాంపు శిబిరంలో బాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈమూడు రోజుల్లో 2వేల మందికి పైగా పాల్గొని ఉచిత మెగాహెల్త్‌క్యాంపు, క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను ఉపయోగించుకున్నారని తెలిపారు. ఈ క్యాంపును దిగ్విజయం చేసిన ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డాక్టర్స్ తిప్పని అవినాష్, రాహుల్ నారాయణ వైద్య బందం,పారా మెడికల్ సిబ్బంది తదితరులు సహకరించారని తెలిపారు.అలాగే మరిన్ని గిరిజన తండాల్లో ఆదివాసులకు చేరువగా వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

21న పారా మెడికల్ కోర్సుల్లో రెండవ విడత కౌన్సిలింగ్

నవతెలంగాణ-మట్టెవాడ

2022 - 23 విద్యాసంవత్సరానికి సంబంధించిన వివిధ పారా మెడికల్ కోర్సుల్లో మిగిలిపోయిన 114 సీట్ల భర్తీకోసంఈనెల 21న ఉదయం 9 గంటలకు కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని ఆడిటోరియంలో మాఫ్‌ఆఫ్ రెండవ విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ దివ్వెల మోహన్‌దాస్ శుక్రవారం తెలియజేశారు. పారామెడికల్‌కి సంబంధించి 13 రకాల వివిధకోర్సులకు కౌన్సిలింగ్ జరుగుతుందనీ, ఈ కౌన్సిలింగ్లో గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే రెండవ విడత కౌన్సెలింగ్ కు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. పారామెడికల్ కోర్సులకు సంబంధించిన ఖాళీలలో మాఫ్‌అఫ్ కౌన్సిలింగ్‌కు హాజరైన అభ్యర్థులను మెరిట్ ప్రామాణికంగా సీట్ల భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలింగ్ హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొనిరావాలని ఒరిజినల్ సర్టిఫికెట్ లేని వారు కౌన్సిలింగ్‌కు అనర్హులుగా పేర్కొన్నారు.

రాయపర్తి అంగడి వేలం వాయిదా

నవతెలంగాణ-రాయపర్తి



రాయపర్తి అంగడి వేలం వాయిదా పడ్డట్లు సర్పంచ్ గారె నర్సయ్య తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీలో మండల ఎంపీఓ తుల రాంమ్మోహన్ ఆధ్వర్యంలో అంగడి వేలం ఏర్పాటు చేయగా టెండర్‌దారుడు ఒక్కరే రావడంతో ఈనెల 15కు వాయిదా వేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనే వారు పాటకు ముందు సీల్డు టెండర్లు దాఖలు చేయాలని వేలంపాట పూర్తి అయిన పిదప సీల్డుకవర్లు ఓపెన్‌చేయడం జరుగుతుందన్నారు. టెండర్ దక్కించుకున్న వారు వెంటనే పాట మొత్తం డబ్బుకు నాల్గవ వంతు చెల్లించాలి అన్నారు. మిగతా డబ్బులు ప్రతినెల 2న వాయిదాల పద్ధతిలో చెల్లించాలని తెలిపారు. కాంట్రాక్టర్ తమస్వంత ఖర్చులతో లీజ్ రీడ్ ఎగ్జిక్యూటివ్ చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన తర్వాతనే కాంట్రాక్టుకు అంగడిలో రుసుము వసూలుకై రశీదు పుస్తకములు ఇస్తూ అనుమతించబడడం జరుగుతుందని వివరించారు. కాంట్రాక్టు వారుగ్రామపంచాయతి నిర్ణయించిన ఫీజుమాత్రమే వసూలు చేయాలని అందుకు భిన్నంగా వ్యవహరిస్తేఎలాంటి నోటీసు లేకుండానే కాంట్రాక్ రద్దు చేయబడుతుందని పేర్కొన్నారు.

కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి

గ్రామంలో స్వైర విహారం చేస్తున్న కుక్కల బెడద నుండి గ్రామస్తులను కాపాడడానికి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఎంపీఓకు గ్రామపంచా యతీ పాలకమండలి వినతి పత్రాన్ని అందించారు. ఇప్పటికే కోతుల దాడులతో విసుగు చెందుతున్న గ్రామస్తులు కుక్కల దాడులతో భరిద్ధ భయాందోళనకు గురవుతున్నారని విన్నవించారు. తమ సమస్యలను పై అధికారుల దష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గుగులోత్ అశోక్, కారోబార్ మల్లయ్య, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ పరిశీలన బృందం సందర్శన

నవతెలంగాణ-సంగెం

మొంగ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా పరిశీలన బందం శుక్రవారం సందర్శించారు. కే సుభాష్,వి కొమురయ్య, కే ఆనందమోహన్,డాక్టర్ కుమారస్వామి,ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందం పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సంబంధించి సిలబస్,ప్రత్యేక తరగతుల నిర్వహణ, అల్పాహారము వివరాలను విద్యార్థులను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడంలో ఉపాధ్యాయులు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పరీక్షల పట్ల భయం లేకుండా మనోధైర్యాన్ని ఇవ్వడం కోసమే వారితో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాగిరి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం, మండల సీఆర్‌పీలు పాల్గొన్నారు.



గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు





25 బృందాలుగా 16 గ్రామాల్లో తనిఖీలు

215 మందిపై కేసులు నమోదు

దళిత కాలనీలలో నిరసనల వెల్లువ

నవతెలంగాణ-ఆత్మకూర్

విద్యుత్ విజిలెన్స్ అధికారుల బృందాలు ఆత్మకూరు మండలంలో ఆకస్మిక దాడులు చేసి విద్యుత్ చౌర్యానికి పాలుపడుతున్న 215 మందిపై కేసులు నమోదు చేసారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో డీఈ సామ్యనాయక్ ఆధ్వర్యంలో ఆపరేషన్ హనుమకొండ నుండి 25 విద్యుత్ విజిలెన్స్ అధికారుల బృందాలు16 గ్రామాల్లో దాడులు చేశాయి. ఎస్సీకాలనీలలో దాడులు చేయడంతో 579 సర్వీసులకు మీటర్లు లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేశామని డిఈ తెలిపారు.19 మంది కొత్తగా మీటర్లను తీసుకునేందుకు ముందుకు వచ్చారని వారికీ విద్యుత్ అధికారులు సహకరిస్తారని అన్నారు. మీటర్లు లేని వారందరు వెంటనే మీటర్లకు దరఖాస్తు చేసుకోవాలని 101 యూనిట్ వరకు వాడుకునేందుకు ఉచితంగా అందచేస్తామన్నారు. తరచు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వెంటనే మీటర్లకు డబ్బులు కడితే కొత్త మీట ర్లు అందచేస్తామని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ ఆకస్మిక దాడుల్లో విజిలెన్స్ అధికారులు దేవేందర్‌నాయక్, దానయ్య, గంగారెడ్డి, జానకిరాంరెడ్డి, రాజు,అశోక్, విజిలెన్స్ ఏఈలు రవి కుమార్, సందీప్‌తో పాటు ఇతర మండలాల ఏఈ పాల్గొన్నారు.

అధికారులతో వాగ్వాదానికి దిగిన పర్వతగిరి రాజు

కాంగ్రెస్ ప్రభుత్వ హయాం నుండి దళిత కాలనీల్లో ఉచితకరెంటు అందిస్తున్నాం. టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే దళితకాలనీ వాసులపై ఎలా విజిలెన్స్ దాడులు చేస్తారంటూ విజిలెన్స్ అధికారులతో రాష్ట్ర సర్పంచ్ ఫోరం నాయకులు పర్వతగిరి రాజు వాగ్వాదానికి దిగారు. దళితులపై కేసులునమోదు చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దళిత కాలనీ వాసులతో కలిసి జాతీయ రహదారిపై ఆందోళన చేసేందుకు ప్రయత్నించడంతో విద్యుత్ అధికారులు పర్వతగిరి రాజుతో మాట్లాడి మీకు ఇబ్బంది లేకుండా చేస్తామని మాట ఇవ్వడంతో ఇప్పుడు వారికి విద్యుత్ సరఫరా నిలిపి వేయవద్దని విజిలెన్స్ అధికారులతో మాట్లాడి దళితకాలనీకి విద్యుత్ సరఫరా అందేలా చేసారు. రాజుతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు బరుపట్ల కిరీటి,మంద చంద్రమోహన్, నత్తిచందర్, సాంబయ్య భారీఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన సైన్స్ టాలెంట్ వేడుకలు



నవతెలంగాణ-వరంగల్

హన్మకొండ ప్రాంతీయ సైన్స్ కేంద్రం లో శుక్రవారం జాతీయసైన్స్ దినోత్సవం వేడుకలను ముగించారు. జిల్లా విద్యాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ ప్రతిభాన్వేషనలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రం తో పాటు నగదుపురస్కా రాలు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 1300మంది విద్యార్థులకి పైగా పాల్గొన్న ఈకార్యక్రమంలో జిల్లా స్థాయి సైన్సు టాలెంట్‌గా ప్రథమ స్థానంలో డి.సిరి జెడ్‌హెచ్ఎస్ ఊకల్, ద్వితీయ స్థానంలో సీహెచ్ కార్తిక్ జీహెచ్ఎస్ నరేంద్రనగర్, తృతీయ స్థానంలో టీ.మణిసాయి మురళి స్టాండర్డ్ హై స్కూల్ కాశీబుగ్గ నిలిచారు.

ఈ ముగింపు కార్యక్రమం సందర్భంగా మీట్ ది సైంటిస్ట్ అంశంలో విద్యార్థులతో ఎన్ఐటీ విశ్రాంత ఆచార్య రామచంద్రయ్య విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. రిసోర్స్ పర్సన్ శ్యామ్ సుందర్ రెడ్డి పలు రకాల ప్రయోగాలను చేసి విద్యార్థులకు ఆసక్తిని కలిగించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి లయన్స్‌క్లబ్ తరఫున రీజినల్ కోఆర్డినేటర్ రాంగోపాల్‌రెడ్డి స్కూల్ బ్యాగ్స్, రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. అనంతరం జిల్లా విద్యాధికారి వాసంతి మాట్లాడుతూ సైన్స్ కార్యక్రమం వరంగల్ జిల్లాలో ఈ సారి అత్యంత అద్భుతంగా జరిగిందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, సైన్స్‌సెంటర్ ఇంఛార్జి డాక్టర్‌రాకేష్, వెంకటేశ్వర రావు, అశోక్, రాజయ్య, రిసోర్స్ పర్సన్స్ సురేష్ బాబు, కృష్ణ, సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం పనులు చేస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే చల్లా

'నవతెలంగాణ పత్రిక' వరుస కథనాలకు స్పందించి కాలువ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి

కాంట్రాక్టర్, అధికారులు హెచ్చరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు నిధులు ప్రభుత్వం నుండి తీసుకువస్తే కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేస్తున్నారని వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గత పది రోజుల క్రితం నాణ్యతలేని కాలువ నిర్మాణ పనులపై 'నాసిరకం పనులు-పట్టించుకోని అధికారులు', 'ఎమ్మెల్యే లక్ష్యాన్ని నీరుకారుస్తున్న కాంట్రాక్టర్' అనే వరుస కథనాలతో 'నవతెలంగాణ'లో వచ్చిన వార్తలకు స్పందించి శుక్రవారం మండల కేంద్రంలో పెద్దచెరువు నుండి రాయకుంట వరకు నిర్మాణం జరుగుతున్న కట్టు కాలువ పనులను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలిస్తూ గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఆత్మకూరు మండల కేంద్రాన్ని ఆదర్శముగా అభివద్ధి చేయాలన్న దృఢసంకల్పంలో భాగంగానే కొట్లది రూపాయల నిధులను తీసుకవచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానికంగా ఉండి కాంట్రాక్టర్ల చేత నాణ్యతతో కూడిన పనులు చేయించాలని ఎమ్మెల్యే అన్నారు. 10 ఫీట్ల వెడల్పుతో కాలువనిర్మాణం పూర్తిచేస్తుంటే రాయకుంట,బ్రాహ్మణపల్లి చెరువులకు వర్షం నీరు,ఎస్ఆర్ఎస్పీ నీరు రావడంవల్ల అదనంగా 1000 ఎకరాలు వారి పంటసాగవుతుందన్నారు. అధికారులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఎవరైనా ఇష్టారాజ్యంగా పనులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కోటి రూపాయలతో పాత బస్టాండ్ నుండి పోచమ్మ సెంటర్ వరకు సిమెంట్ రోడ్డు,గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు వేయిస్తున్నామని అన్నారు. ఇప్పటికే రోడ్డు విస్తరణంలో ఇండ్లు కోల్పోయిన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ అందించామన్నారు. సొంత ఇంటి స్థలం ఉంటే ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక స్థోమత



లేని నీరుపేదలందరికీ గృహలక్ష్మి పథకంలో 3 లక్షల రూపాయలు ఒక్కొక్క లబ్ధిదారునికి అందచేస్తామన్నారు. అలాగే దళితులందరికి దళితబంధు పథకం అందించి ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ మార్క సుమలత రజినీకర్,ఏఎంసి చైర్మెన్ బొల్లబోయిన రాధా రవియాదవ్,మండల రైతు కోర్డినేటర్ ఎన్కతాల్ల రవీందర్,పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్,సర్పంచ్లు మచ్చిక యాదగిరి,మదాసి అన్నపూర్ణ రాజు, ఎన్కతాల్ల విజయ అంశాల్,అర్షం బలరాం, రంపిస మనోహర్,ఎంపీటీసీ లు అర్షం వరుణ్ గాంధీ,బొమ్మగాని బాగ్యా రవి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు భాషాబోయిన పైడి,పొగాకుల సంతోష్, రేవూరి ప్రవీణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి





నవతెలంగాణ-చెన్నారావుపేట

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజాసంక్షేమమే ఆలోచనగా గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం బాటలు వేస్తున్నదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రూ.3 కోట్లతో బీటీ, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ మండలం లోనే పెద్ద గ్రామం అయినప్పటి కీ మునుపెన్నడూ అభి వృద్ధికి నోచుకోలేదన్నారు. రా జకీయాలకే పరిమితమైన ఉప్పరపల్లి గ్రామం కేసీఆర్ ప్రభుత్వంలో ఇటీవలే ఈ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సిసి రోడ్ల నిర్మాణానికై అత్యధిక నిధులు కేటాయించి పనులను పూర్తి చేయడంజరిగిందన్నారు.వీటితో పాటు మన ఊరు-మన బడి కార్యక్రమం కింద మొదటి విడత లోనే ఈ గ్రామాన్ని ఎంపిక చేసి రూ.1.05 కోట్లతో విద్యాపరంగా అన్నిరకాల సౌకర్యాలతో పాఠశాలలను పున:నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు.ఇరు గ్రా మాల ప్రజల కోరిక మేరకు, గత ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో రూ.1.95 కోట్ల అంచనా వ్యయంతో నెక్కొండ మండలం సీతారాంపురం నుండి చెన్నరావు పేట మండలం ఉప్పరపల్లి గ్రామం వరకు నూతనంగా నిర్మించనున్న బీటీరోడ్డునిర్మాణ పనులకు అదేవిధంగా రూ.1.20కోట్ల వ్యయంతో ఉప్పరపల్లి గ్రామంలోని అంతర్గత సీసీరోడ్ల నిర్మాణ పనులకు కూడా నేడు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండలపార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పం చ్‌లు, పార్టీ ముఖ్య నాయకులు, పీఏసీఎస్ చైర్మన్లు, క్లస్టర్ భాద్యులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పర్వతగిరి : రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గిరిజన ప్రాంతాల్లో తండాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కషి చేస్తోందని ఇస్లావత్ తండా సర్పంచ్ రమేష్ నాయక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ అన్నారు.గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా శుక్రవారం సిసి రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షలు మంజూరు కాగా పనులను వారు ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ మాత్రమే తండాలను ప్రత్యేక పంచాయతీ లుగా ఏర్పాటు చేసి, మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పీర్యానాయక్, పంచాయతీ కార్యదర్శి డి.కృష్ణంరాజు, నాయకులు భూక్య రమేష్, ఇస్లావత్ శోభన్, లాలు, రవి కాలు, గ్రామంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలం పులుకుర్తి గ్రామంలో రూ.45 లక్షల సీసీ రోడ్డు పనులను ఎంపీపీ కాగితాల శంకర్, సర్పంచ్ గోవిందుఅశోక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాలు అభివద్ధి చెందుతున్నాయని తమ గ్రామానికి కూడా నిధులను అందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ , గరిగే కష్ణమూర్తి ,పిఏసిఎస్ చైర్మన్ బొల్లు రాజు, మెంతుల రాజు, ఎడ్లగోపాల్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

బల్దియా మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను వెంటనే పరిష్కరించాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు అంశం అనేక ఏళ్లగా కోల్డ్ స్టోరేజీలోనే నానుతూనేఉందని ఎన్నికల సమయాల్లో జాతీయ పార్టీలు మహిళా రిజర్వేషన్లు కు సంబంధించిన హామీలు ఇవ్వడం ఆ తర్వాత హామీని తుంగలో తొక్కడం పరిపాటిగా మారింది రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పరిష్కరించేందుకు ఒక అడుగు ముందుకు వేయలేదు. కేంద్రంలో సంపూర్ణ మెజారిటీ ఉన్న ప్రభుత్వానికి గాని, నిజంగానే చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్‌చేయడం పెద్ద కష్టమేమి కాదు. ఇప్పటికే గత ఎనిమిదిన్నర ఏండ్లుగా ఈ అంశాన్ని కనీసం పట్టించుకోలేదని వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లునుపాస్ చేయాలని భారత ప్రధానమంత్రి మోడీకి మేయర్ గుండు సుధారాణి ఒక లేఖ పంపించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు

ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల ప్రసన్న కుమార్

నవతెలంగాణ-హస్మకొండ



జిల్లాలోని పలు విద్యాసంస్థలు పరీక్షల సమయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే ప్రత్యక్ష దాడులు చేస్తామని అఖిల భారత విద్యార్థి సమైక్య హన్మకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల ప్రసన్నకుమార్ హెచ్చరించారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్బంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇంటర్, పదవతరగతి వార్షికోత్సవ పరీక్ష జరగబోతున్న నేపథ్యంలో హాల్‌టికెట్ ఇవ్వకుండా ఇబ్బందిపెడితే ఆ విద్య సంస్థ పై ప్రత్యక్ష దాడులకు వెనుకడుగు వేయబోమని హెచ్చరించారు. ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఇప్పటివరకు స్కాలర్షిప్ అందలేదని దీంతో ఫీజు చెల్లించి హాల్ టికెట్ తీసుకెళ్లండి అని షరతులు విధించే కళాశాల యజమానులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయించుకోవాలి తప్ప విద్యార్థులను ఇబ్బంది పెడితే సహించమన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థుల బంగారు భవిష్యత్తులో ఆడుకోవద్దని,ఈ సమయంలో విద్యార్థులను మానసికంగా వేధింపులకు గురి చేస్తే అఖిల భారత విద్యార్థి సమాఖ్యగా తాము సహించబోము అని ఆయన హెచ్చరించారు.

అట్టహాసంగా ప్రారంభమైన మహిళా క్రీడోత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవంలో భాగంగా శుక్రవారం హన్మకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో మహిళా క్రీడా పోటీలను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలను అన్నీ రంగాల్లో సమభాగంలో అవకాశం కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు.మహిళలు ఇంటికే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు, ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల కోసం ప్రత్యేకంగా ప్రతి మంగళ వారం ఆరోగ్య మహిళ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మహిళలు ఆరోగ్యంగా ఉండడం కోసం న్యూట్రిషన్ కిట్స్ అందిస్తుందన్నారు.కరోనా సమయంలో వైద్య సేవలు అందించిన ప్రతి ఒక్కరికీ సన్మానంతో పాటు అనారోగ్య సమస్యలతో ఉన్న మహిళలకు ఈ నెల 13న 8రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామని చెప్పారు. 14న పారిశ్రామిక రంగంలో మహిళలను ప్రోత్సహించడానికి కేయులో ఆడిటోరియంలో విహబ్‌వారి ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామన్నారు.

గుండెపోటుతో మున్సిపల్ కార్మికుడు మృతి

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం దళితవాడకు చెందిన మున్సిపల్ కార్మికుడు కాగితాల కోర్నేల్ (51) విధులు నిర్వర్తిస్తూ ఆకస్మి కంగా గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి రత్నమాల మృతుడి ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అతడు గత 30 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నాడని, వెంటనే మున్సిపల్ కమిషనర్, మేయర్, అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆమె వెంట గొర్రె సారయ్య, మైదంరత్నం, నలిగంటి పాల్, గొర్రె శ్రీనివాస్, మైదం చక్రపాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-కాజీపేట



భారత ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ నేషనల్ జియోఫిసికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కీర్తి శ్రీవస్తవ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు దేశవ్యాప్తంగా ఉన్న మహిళా రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు అధ్యాపకుల కోరకు ఏడు రోజులు ఎస్టియుటిఐ సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ శిక్షణ కార్యక్రమానికి సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా శుక్రవారం ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కీర్తి శ్రీవాస్తవ హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని ముందు కెళ్లాలి, ఉమెన్ సైంటిస్ట్ ప్రోగ్రామ్ , ఇండో యుఎస్ ఫెలోషిప్ భారత ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. న్యూక్లియర్ పవర్ స్టేషన్లలో సునామీ ప్రమాదాల పరిశోధన పద్ధతులను వివరించడం జరిగింది అన్నారు.

నిట్ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వి ఉమా మహేశ్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిశోధనలలో మహిళల పాత్ర కీలకమైందని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఫ్యాకల్టీ వెల్ఫేర్ ప్రొఫెసర్ వైఎన్ రెడ్డి, ప్రొఫె సర్ సోమశేఖర్, ప్రొఫెసర్ వి రాజేశ్వరరావు, ప్రొఫెసర్ కాశీనాథ్, పిఎస్ఓ డాక్టర్ టీకే సాయి, టెక్నికల్ ఆఫీసర్స్ హరీష్, రవికుమార్, సంజీవని దేశ నలుమూలల నుండి శిక్షణకు హాజరైన 34 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







గ్రామస్తులపై పిచ్చికుక్కల దాడి



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలో ఇద్దరు గ్రామస్తులపై పిచ్చికుక్కలు దాడి చేసి గాయపరిచాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పొలం పనులకు వెళ్లి తిరిగి వస్తున్న ఇర్ప ముత్తయ్య, కిరాణ సమాను తీసుకుని వెళ్తున్న సర్వర్ పై పిచ్చి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. మరో బాలుడిపై దాడికి యత్నిస్తున్న సమయంలో అటుగా వచ్చిన ఇతర గ్రామస్థులు అడ్డుకుని తరిమారు. గాయపడిన వారికి పీహెచ్ సి లో చికిత్స చేసి రేబీస్ వ్యాక్సిన్ వేశారు. పిచ్చి కుక్కల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి సూచించారు. కుక్కల సంతతి పెరగకుండా చూసేందుకు పశు వైద్యాధికారితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మెరుగైన ఆరోగ్యానికి హోమియో వైద్యం తప్పనిసరి

నవతెలంగాణ-గూడూరు



మెరుగైన ఆరోగ్యానికి హోమియో వైద్యం తప్పనిసరిగా చేయించుకోవాలని హోమియో డిస్పెన్సరీ డాక్టర్ రజిత అన్నారు. ఆయుష్ శాఖ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ప్రశాంతి ఐఏఎస్, వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రవి నాయక్ ల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని మచ్చర్ల గ్రామం లో హోమియో వైద్య శిబిరం నిర్వహించి 204 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మచ్చర్ల సర్పంచ్ మని చందన, వైద్య సిబ్బంది అక్బర్, ఇందుమతి, పద్మ, మనోహర్, సంజీవరావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- కుమ్మరకుంట నాగన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీలు టీచర్లు ఆయాలు తమ సమస్యలు పరిష్కరించాలని సిడిపిఓ ఆఫీస్ ముందు ధర్నా శుక్రవారం నిర్వహించడం జరిగినది ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు దార స్నేహ బిందు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు ఆయాలు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంతో పనిచేయడం జరుగుతుంది అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని చనిపోతే దాన సంస్కరుడు ఖర్చులు ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మినీ అంగన్వాడి టీచర్లను మే అంగన్వాడి టీచర్లుగా గుర్తించాలని అర్హులైన ఆయాలను టీచర్లుగా గుర్తించాలని వాళ్లు డిమాండ్లతోటి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ డిమాండ్లను తక్షణమే పరిష్కరించకుంటే రాబోయే కాలంలో ఆందోళన పోరాటాలు ఉధతం చేస్తామని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వాసం దుర్గారావు అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు ధార సుజాత శివకుమారి సరోజన సలీమా ఆండాలు ఉపేంద్ర అమ్మ పాల్గొన్నారు.

నేడు జేవీవీ మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా జన విజ్ఞాన వేదిక అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో మార్చి 11 మధ్యాహ్నం ఒంటిగంట నుండిసాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించుటకు నిర్ణయించినట్లు జెవివి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తడకమల్ల బ్రహ్మం లింగంపల్లి దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ రంగాల మహిళా ఉద్యోగులను భాగస్వామ్యం చేసి వారితో ఆటల పోటీలు మరియు ఒక్క నిమిషం ఆటలు అలాగే సాంస్కృతిక పోటీలను నిర్వహించి అందులోని విజేతలకు బహుమతులను ప్రధానం చేయనున్నట్లు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో విద్యారంగం, డ్వాక్రా మహిళలు ,ఏఎన్ఎమ్స్, అంగన్వాడీలు, గృహిణులు విద్యుత్ రంగం, వ్యవసాయ మరియు రాజకీయరంగంలో పనిచేయుచున్న మహిళలందరూ పాల్గొనేలాగా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. కావున ఆయా రంగాలలో పనిచేయుచున్న మహిళలు ఈ క్రింద సూచించిన జన విజ్ఞాన వేదిక బాధ్యులకు సమాచారం అందజేసి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రనికి జె వివి రాష్ట్రబాధ్యులు, అధికారులు, హాజరువుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దలిసిన వారు జై వీరి మెహబూబా జిల్లా సమతా కన్వీనర్ వై ఉమాదేవిని 9966178235 నెంబర్లో అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి టి సునీత ను 7032084720 నెంబరు సంప్రదించాలని తెలిపారు.



పామాయిల్ పంటలతో రైతులకు లాభాలు

- జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

పామాయిల్ పంటలు రైతులు సాగు చేస్తే అది ఇక లాభాలు వచ్చి రైతులు ఆర్థికంగా ఎదుగుతారని జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ అన్నారు మండలం లోని నర్సింలగూడెంలో విస్తతంగా పర్యటించి పంటలపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంటల నమోదును పరిశీలన ఎలా ఉందని సంబంధిత ఏఈఓ ను అడిగి తెలుసుకున్నారు , రైతులకు పామాయిల్ పంట సాగు లాభాలు, సబ్సిడీల గురించి రైతులకు క్లుప్తంగా వివరించామని అన్నారు , అలాగే ప్రస్తుతం వరిలో వచ్చు కాండం కుళ్ళు తెగులు, మోగిపురుగు, అగ్గి తెగులు మీద సస్యరక్షణ చర్యలు మరియు ఎరువుల యాజమాన్య పద్ధతులను వివరంగా వెల్లడించామని అన్నారు, రైతులు వ్యవసాయ అధికారుల సలహా సూచనలను పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొంది ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి ఏ ఈ ఓ శిరీష, ముజాహిద్ మరియు రైతులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతో మేలు

నవతెలంగాణ- దంతాలపల్లి

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని గున్నే పల్లి గ్రామ సర్పంచ్ గండి వెంకట్ నారాయణ గౌడ్ తెలిపారు. చిరుధాన్యాల ఆహార పండుగ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గున్నే పల్లి గ్రామంలో శుక్రవారం చిరుధాన్యాల ఆహార ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చిరుధాన్యాల ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు, చిరుధాన్యాలలో పోషకాలను గుర్తించి అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయ మన్నారు. చిరుధాన్యాలలో లభించే పోషకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వాటి విలువ ను ప్రజలకు వివరించడానికే ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధా, అంగన్వాడి ఆయాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శుచికరమైన భోజనం అందించాలి

- జిల్లా సహకార అధికారి ఎస్‌డీ ఖుర్షీద్

నవతెలంగాణ పెద్దవంగర



పాఠశాలల్లోని పిల్లలందరికీ మంచి శుచికరమైన భోజనం అందించాలని జిల్లా సహకార అధికారి ఎస్డీ ఖుర్షీద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, వంటగది, స్టోర్ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ నీరు నిల్వకుండా చూసుకోవాలని అన్నారు. వంట గదులను పరిశీలించి, వంట చేసే ఆవరణ మొత్తం శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గడువు ముగిసిన పదార్థాలను వాడకుండా, తాజా నాణ్యత గల వస్తువులను, తాజా కూరగాయలను కొని శుభ్రంగా కడిగి వంటకు ఉపయోగించాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. త్వరలో జరగబోయే పది పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలన్నారు. పట్టుదల, ప్రణాళికతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, సంధ్యారాణి, కళ్యాణి, సైదమ్మ, పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలి

నవతెలంగాణ-కొత్తగూడ



ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం జరిగిన మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ కొత్తగూడ, గంగారం మండలాల్లో మంజూరీ అయిన అభివద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేసేందుకు కషి చేయాలని కోరారు. వేసవి కాలం గ్రామాల్లో తాగునీటి సమస్య చూడాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు కనుక్కోవాలని అదనపు నిధులు మంజూరీ కోసం నివేదికలు అందచేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ల ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులగూర్చి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తియ్యేలా చూడాలన్నారు. ఫారెస్ట్ అనుమతులకోసం కషి చేస్తానని హామీ ఇచ్చారు. పశుసంవర్ధక శాఖ సబ్ సెంటర్లు, మండల కేంద్రంలో ఆసుపత్రి భవణ నిర్మాణానికి నిధులు మంజూరీ కోసం రాష్ట్ర ఉన్నత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సీతక్క శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్ సింగ్, జెడ్పి సీఈఓ రమాదేవి, ఎంపిడిఓ భారతి, ఎంపిటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్

నవతెలంగాణ-కేసముద్రం



కేసముద్రం మండల కేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతు సంబంధిత సిస్టం ఆపరేటర్ ఖాదర్ కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడం అయినది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ 2022 మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు వెయ్యి రూపాయలతో పాటు మరో రెండు వేల రూపాయలు కలిపి నెలకు రూ. 3000 రూపాయలు ఇస్తామని చెప్పి సంవత్సరం కావస్తున్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు,తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మధ్యన భోజన కార్మికులకు వెంటనే వేతనాలు విడుదల చేయాలని అన్నారు. కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలని పెండింగ్లో ఉన్న బిల్లులు తక్షణమే విడుదల చేయాలని అధికారులను కోరడమైనది. ఈనెల 13న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బానోతు సునీత, అనిత పద్మ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం రూ.3000 వెంటనే అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు ఎంఈఓకు మెమోరాండం అందజేయడం జరిగినది. అనంతరం యశోద అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ...నిరంతర పోరాటాల ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచుకోవడం జరిగినదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 40, 60 శాతం నిష్పత్తి ప్రకారం వేతనాన్ని చెల్లిస్తాయని గత ఏడాది మార్చి 15 అసెంబ్లీలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల గౌరవ వేతనాన్ని రూపాయలు మూడు వేలకు పెంచుతామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి, జీవో నెంబర్ 8ని విడుదల చేసిన విషయం తెలిసిందే కానీ నేటికీ దాని అమలు చేయలేదని వారు విమర్శించారు. తక్షణమే అప్పటి నుంచి బకాయిలతో సహా చెల్లించాలని, వంట గ్యాసు, గుడ్లు పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, విజయ, భాగ్యమ్మ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని వాటిని ప్రజలకు తెలియపరచి చైతన్య పరచడమే లక్ష్యంగా సిపిఎం ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా మూడు జాతాలు నిర్వహిస్తున్నదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వేజేళ్ళ సైదులురావు భవనంలో నిడికొండ చంటి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ...దేశంలో ప్రజాస్వామ్యం మీద దాడి జరుగుతున్నదని, మతసామరస్యానికి సామాజిక న్యాయానికి విఘాతం కలుగుతున్నదని, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు ఆధాని అంబానీలకు కట్టబెడుతున్నదని బిజెపి నియంతత విధానాలను ఈ రాష్ట్ర ప్రజలకు తెలియపరచి చైతన్యవంతం చేయడానికి ఈ యాత్ర కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ప్రజలను చైతన్యపర్చడం కోసం ఈ యాత్ర కొనసాగుతున్నదని వారు పేర్కొన్నారు. విభజన చట్టంలో పొందుపరిచినట్టుగా బయ్యారంలోనే ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ తదితర హామీలను తుంగలో తొక్కి గత ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంగా బిజెపి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ కాలం వెల్లబుచ్చుతుందని విమర్శించారు. ప్రజా సంక్షేమం అభివద్ధి గురించి కేంద్రం, పట్టించుకోవట్లేదు అని విభజన చట్టంలో హామీ ఇచ్చి వాటి అములుకు కషి చేయటంలో లోపం ఉందని దీనిపై ఇప్పటికైనా కేంద్ర, ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఆచరణలో వాటి అమలు చేయాల్సిన బాధ్యత ఉన్నదని తెలియపరిచారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు యాత్రలు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని ప్రజలను చైతన్యవంతం చేసి వాటి అమలు కోసం జరిగే మార్చి 17 తారీఖున హన్మకొండలో ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరితో ప్రారంభం చేసినా తదుపరి వయా మహబూబాబాదుకు ఆ రోజు సాయంత్రం 6 గంటలకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా ప్రజలంతా అందులో భాగస్వాములు అయి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు వల్లాల వెంకన్న, ఎస్కే యాకూబ్, కడారి విజయ, జే శ్రీను, ఎన్ మోహన్, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు





నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల కేంద్రంలో సీతారాంపురం ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు డిఎస్‌విఎన్ మాధురి గారి చేతుల మీదుగా విజేత లకు బహుమతులు అందజేయడం జరిగింది. విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల యొక్క పాత్రలు పోషించడం చాలా కష్టంగా ఉందని, ఎంతో శ్రమతో కూడుకొని ఉన్నటువంటి పదవులని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం టీ. శ్రీనివాస్, బి రామ్మోహన్, కె. విజయలక్ష్మి, బి. వెంకటేశ్వర్లు, జె. వెంకటేశ్వరరావు, డి. శ్రీశైలం, టి. ఇందిరా, ఎండి. ఫిరోజ్ ఖాన్, బి. నగేష్, డాక్టర్ టి. నిర్మల, కె. మేరీశీల తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : బొమ్మకల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలు బోధించారు. కొందరు విద్యార్థులు వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించి, పలువురుని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పూసల శిరీష మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి తీయడానికి దోహదపడతాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మారపు రమేష్, లావణ్య, విద్యా వాలంటీర్ స్రవంతి, అంగన్వాడీ టీచర్ రంగు అంబిక, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు ఉపాధ్యాయులుగా తమ స్వీయ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తేజోన్నత రెడ్డి మాట్లాడుతూ పిల్లలను ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంలో మార్పు వస్తుందని చెప్పారు. దేశానికి వెన్నెముక రైతు అయితే సమాజానికి వెన్నెముక ఉపాధ్యాయుడు అలాంటి ఉపాధ్యాయ వత్తిలో ప్రత్యక్ష అనుభవాన్ని పొందడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఉపేందర్, మురళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలోని నెల్లూరు ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు ఆటలు బోధించారు శుక్రవారం జడ్పీహెచ్ఎస్ నెల్లికుదురు పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు ఒకరోజు స్వయం పరిపాల దినోత్సవంలో ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో పాఠాలను బోధించామని అన్నారు అన్ని వత్తులలో కెల్లా ఉపాధ్యాయ వత్తి గొప్పదని అన్నారు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం పట్ల అనేక ఇబ్బందులు ఏరుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

కేసముద్రం : మండలంలోని అర్పణపల్లి గ్రామంలో ని ప్రాథమికోన్నత పాఠశాల అర్పణపల్లి గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు భోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ భోదన చేసినటువంటి చాత్రోపాధ్యాయులకు పాఠశాల చైర్మన్ మహమ్మద్ నబిసాబ్ బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్.నర్సింహరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి









- ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహిళ చైతన్య మూర్తి ధ్రువతార సావిత్రిబాయి పూలే చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చి భావితరాలకు అందించాలి.అని నర్సయ్య, సారయ్య అన్నారు.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సామాజిక మార్పు కి మహిళల వెనుకబాటుకు విద్య లేకపోవడమే కారణమని గ్రహించి స్త్రీ విద్యా వ్యాప్తికి ఆజన్మాంతం కషి చేసిన మహిళ చైతన్య మూర్తి సంఘసంస్కర్త ,ధ్రువతార సావిత్రిబాయి పూలేని అన్నారు.శుక్రవారం కేసముద్రంమండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మందుల కష్ణమూర్తి, సామల నరసయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్య పడుతుందని నమ్మిన ఆమె వేల సంవత్సరాలుగా భారత స్త్రీకి విద్య అందుబాటులో లేదని ఆ విద్య విజ్ఞాన జ్యోతిని స్త్రీ జాతికి ప్రసాదించిన సాహసనారి సావిత్రిబాయి పూలే నని అన్నారు.1896-97లొ సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయని, ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాలలోని నిమ్న వర్గాల పేదల కోసం జోలె పట్టి విరాళాలు సేకరించి అందించి ప్లేగు వ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించిన గొప్ప మానవత మూర్తిఅన్నారు. చివరికి ఆ ప్లేగు వ్యాధి సావిత్రిబాయి పూలే కు సోకి మార్చి 10 -1897లొ మరణించిందని తెలిపారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శమని ఆమె ఆశయ సాధనకు కషి చేయడమే ఆమెకు మనమిచ్చే నివాళులని అన్నారు. పాలక ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే చరిత్రను నేటి తరానికి తెలియజేయాలని పాఠ్య పుస్తకాలలో సైతం సావిత్రిబాయి పూలే చరిత్రను చేర్చాలని అదేవిధంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను, వర్ధంతిలను కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ పోలె పాక నాగరాజు, సోమారపు మదార్, గద్దల యాక స్వామి, జల్లంపల్లి శ్రీను, మిట్ట గడుపులమహేందర్ ,వల్లందాసు రవి, మిట్ట గడుపుల యాకయ్య, మందుల బాలరాజు, ఇసంపల్లి రాజు, రాపాక సురేష్ ,తాళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

తొర్రూరు : మహిళా హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డోనుక దర్గయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు వస్తం భాస్కర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తులో తీర్చిదిద్దడానికి మెజారిటీ ప్రజలకు చదువు నేర్పడానికి తన తుది శ్వాస వరకు కషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. మతతత్వ ఆర్ఎస్ఎస్ మనువాదులు పేపర్ మీద గీసిన బొమ్మ మాత్రమే సరస్వతి అని మతతత్వ బిజెపి, ఆర్ఎస్ఎస్ మూకలు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. తన జీవితమంతా ఈ దేశ ప్రజలు, మహిళల కోసం అహర్నిశలు కషి చేసి చదువులు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ను భారతదేశ ప్రజలంతా సరస్వతీదేవిలా కొనియాడాలని అన్నారు. సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో దేశంలో ప్రజలకు అక్షర ఆయుధాన్ని అందించిన మొదటి టీచర్ గా చరిత్రలో నిలిచిపోయారన్నారు. అలాంటి మహనీయులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశ మహిళలే కాకుండా ప్రజలందరూ సావిత్రి బాయి పూలే ఆశయ సాధనలో ముందుకెళ్లాలని వారు కోరారు.

బయ్యారం : సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలు శుక్రవారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్ మాట్లాడుతూ... భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకొనేందుకు ఆమె పాఠశాలలు సైతం ప్రారంభించారని, ఆమె విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళల్లో ఎందరికో స్ఫూర్తిని కలిగించాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసభ, సేవాలాల్ సేన, లంబాడి ఐక్యవేదిక, ప్రజా ప్రతినిధులు, ప్రజా గాయకులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతి సందర్భంగా సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లోకేష్ మాట్లాడుతూ అవమానాలను దిక్కరించి, అణగారిన ఆడపిల్లలకు అక్షరాలు నేర్పించిన భారత దేశ మొట్టమొదటి ఉపాధ్యాయిని రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కషి చేసిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు గణేష్, పవన్, తేజ, కష్ణవంశి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో...

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి భాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినయ్ మాట్లాడుతూ...భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మహిళలను చైతన్యవంత పరిచారని భావితరాలకు ఆదర్శంగా ఉన్న దంపతులను మనం ఈ రోజుకు గుర్తించుకున్నామని మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులను మనం ఎప్పటికీ మరువద్దని వారు విద్యా వైద్యం ద్వారా సేవలందిస్తూ, ముఖ్యంగా మహిళలను చైతన్య పరుస్తూ భావితరాలకు బడుగు బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల కోశాధికారి కీర్తి మేరు, యువజన నాయకులు వెన్నం వేణు మేరు, గండు నరేష్, గునిగంటి నరేష్, పొన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

గార్ల : మహిళల విద్య వ్యాప్తికి ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని విశేషంగా కషిచేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతి ఒక్క మహిళ ఆదర్శంగా తీసుకోవాలని బహుజన సమాజ్ వాది పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న అన్నారు. సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలను బిఎస్ పి పార్టీ అధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలలో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని నింపడానికి తొలి తరం మహిళగా పోరాటం చేసి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారని సావిత్రి బాయి పూలే చేసిన త్యాగాలను కొనియాడారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాగ్యా జీవన్,సంతోష్, గణేష్,నవీన్, చంటి తదితరులు ఉన్నారు.

ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో వర్ధంతి వేడుకలు

లింగ సమానత్వానికి పాటుపడిన సామాజిక విప్లవ కారిణి సావిత్రి బాయి పూలే అని ఏఐఎస్ ఫ్ జిల్లా అధ్యక్షుడు యం.లోకేష్ అన్నారు. సావిత్రి బాయి పూలే 126వ వర్ధంతి వేడుకలను ఏఐఎస్ ఫ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.ఉదయ్, తరుణ్, తేజ, ఇర్ఫాన్, కుమార్, వంశీ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థు లకు శుక్రవారం రిటైర్డ్ టీచర్ వనం సదానందం పరీక్షప్యాడ్స్, పెన్నులను బహుకరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని, భవిష్యత్తులో ఉన్న త శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు క్రమశిక్షణతో కూ డిన విద్య అందుతుందన్నారు. ప్రతిఒక్క విద్యార్థి లక్ష్యాలను ఎంచుకొని, ఆ లక్ష్యం సాధించేవరకు నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతామహాలక్ష్మి, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.







రైతు సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-వేలేరు

రైతు సమస్యలు పరిష్కరించా లని వేలేరు మండల బీజేపీ కిసాన్ మోర్చా అధ్వర్యంలో తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రైతులకు రూ.1లక రుణ మాఫీ, 24 గంటల ఉచిత కరెంట్, ధరణి పోర్టల్ రద్దు, సాగునీటి సమస్యల్ని పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తంచేసి వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాజుయా దవ్,సీతసంపత్, వీరన్న, నవీన్,ముద్దసాని వీరన్న,సురే ష్, రాజ్‌కుమార్, రాజు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై పోలీసులు దృష్టి సారించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని పలు గ్రామాల్లో రోజురోజుకు పెరిగిపోతున్న అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై పోలీసులు దృష్టి సారించాలి అని మండ లంలోని ఆయా గ్రామాల ప్రజ లు కోరుతున్నారు. ప్రధా నంగా కొన్ని ప్రాంతాల్లో మందు బాబులు స్థావరాలు, అడ్డాలుగా ఏర్పాటు చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రతీరోజు సాయంత్రం వేళల్లో మద్యపానం, దూమపానం,పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న పోలీసులు నియంత్రణ చేయడం లో దష్టి పెట్టడం లేదని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో ఉన్న వైన్‌షాపులు సమయం అయిపోయిన తరువాత కూడా రాత్రి వేళల్లో అర్ధరాత్రి దాటిన బెల్టు షాపులు నిర్వహిస్తున్న పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.దీంతో రాత్రి వేళల్లో ముఖ్యంగా పాతబడిన ఇల్లు,చెరువులు,బతుకమ్మ,క్రీడా ప్రాంగణాలు,గ్రామాలకు సమీపం లో వున్న రహస్య స్థావరాలు,ప్రధాన రహదారులకు ఇరువైపులా ఎక్కడ పడితే అక్కడ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ మద్యం సీసాలు,సిగరెట్ల డబ్బాలు,పేకాట శిబిరాలు ఏర్పాటు చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిపెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని బాహాటంగానే అనుకుంటున్నారు. నేడు యువత చెడు వ్యసనాలకు అలవాటు వాటి ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్న తరుణంలో వారిని రక్షించేందుకు సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గ్రామాల్లో ప్రతీరోజు సాయంత్రం వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

మహా కుంభాభిషేకం, ధ్వజస్తంభ ప్రతిష్ట



నవతెలంగాణ-సుబేదారి

న్యూ శాయంపేట దోనగుట్ట శ్రీత్రివేదాద్రి సంతోష లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ముముక్షుజన మహా పీఠాధిపతులు శ్రీ శ్రీ సీతారాం గురుదేవులు ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్ట మహా కుంభాభిషేకం, ధ్వజస్తంభ ప్రతిష్ట పలు పూజ కార్యక్రమాలు జరిగినాయని కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రంధి సూర్యనారాయణ సత్యవతి వేల్పులమోహన్‌రావు అనసూయ జరిపించనారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసినారు. వారు మాట్లాడుతూ ఇంత అద్భుతంగా ఎంతో ప్రతిష్టకంగా దేవస్థానాల అభివద్ధికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాబోయే రోజుల్లో దోనగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివద్ధి చెందేలా చూస్తానన్నారు. స్థానిక కార్పొరేటర్ మామిడ్ల రాజు ,మాజీ కార్పొరేటర్స్ మాడిశెట్టి అరుణ శివశంకర్, 49 వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్, దేవస్థాన కమిటీ సభ్యులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదు

టీడబ్ల్యూజేఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపూరావు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

వీ6, వెలుగు పత్రికపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపూరావు అన్నారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. వీ6, వెలుగులను ఎప్పుడు బ్యాన్ చేయాలో మాకు బాగా తెలుసని మీడియా ముందు బాహాటంగా వెల్లడించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఛానల్, పత్రికపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అంటే జర్నలిజం వ్యవస్థను, జర్నలిస్టులను అవమానించే విధంగా ఉందన్నారు. వెంటనే మంత్రి కేటీఆర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా పార్టీలు తేల్చుకోవలసిన అంశాన్ని జర్నలిజానికి ఆపాదిస్తూ మాట్లాడటం మంత్రి కేటీఆర్ స్థాయికి తగదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మీడియా పాత్ర ఎనలేనిదనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని అధికారంలోకి వచ్చినతర్వాతరాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. పాలకుల తాటాకు చప్పుళ్లకు భయపడకుండా నిత్యం ప్రజల పక్షాన జర్నలిస్టులు మా కలాన్ని, గళాన్ని వినిపిస్తారని స్పష్టం చేశారు.

విద్యతోపాటు వైజ్ఞానిక పరిజ్ఞానం అవసరం



నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యార్థి తన లక్ష్యసాధనలో విద్యతోపాటు వైజ్ఞానిక పరిజ్ఞానం అవసరమని 21వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.పుర్కన్ అన్నారు. కాశిబుగ్గలోని స్కాలర్స్ హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన అబ్దుల్ కలాం సైన్స్ ఫెయిర్ అండ్ కల్చర్ హెరిటేజ్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ పుర్కన్, సిఐ గూడూరు సతీష్ కుమార్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతి సాంప్రదాయాలలో రాణించినప్పుడే వాస్తవాలకు అనుగుణంగా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. పాఠశాల చైర్మన్ సంగా వెంకట్రాజం మాట్లాడుతూ కరోనా కాలంలో విద్యార్థుల మానసిక స్థితి, విద్య పరిమాణాలు కొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీ తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల పట్టుదల వల్ల విద్యార్థులు పూర్వస్థితికి రావడానికి దోహదపడిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జీవనజ్యోతి, ప్రిన్సిపల్ నాంపల్లి అశోక్, సాజియా, అంజుమ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-దామెర

దామెర నూతన ఎస్ఐ గా పదవీబాధ్యతలు స్వీకరించిన బి రాజేందర్‌ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుంచం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్ ,దామెర శంకర్, కిన్నెర కోటి ,శనిగరపు సుధాకర్ ,బిక్షపతి ,జక్కుల ఇందిరా తదితర నాయకులు పాల్గొన్నారు

ప్రజల వద్దకు ఆర్టీసీ : డీఎం బాబునాయక్



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరు అంబేద్కర్ చౌరస్తాలో సర్పంచ్ కాయిత మాధవరెడ్డి అద్యక్షతన హన్మకొండ డిపో మేనేజర్ బాబునాయక్ అధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మాధవరెడ్డి, ఉపసర్పంచ్ సద్దాం హుసేన్ లు మాట్లాడుతూ వేలేరు మీదుగా పీచరకు నైట్‌హాల్ట్ బస్‌ను పునరుద్దరించాలని కొరారు. దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించి బాబునాయక్ బస్ పాస్ లను అందజేసారు. కార్యక్రమంలో హన్మకొండ ఆర్టీసీ డిపో సిబ్బంది డిఆర్ రెడ్డి, జి.రాజయ్య, దివ్యాంగులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులచే పనులు చేయిస్తున్న ఉపాధ్యాయుడు







నవతెలంగాణ-చెన్నారావుపేట

చదివించే ఆర్థిక స్తోమత లేక విద్యార్థులు తల్లిదండ్రులు దగ్గర్లోని పాఠశాలలో చేర్పిస్తే చదువు లేక, వెట్టీ చాకిరితో నానా ఇబ్బందులు పడుతున్న సంఘటన, మండల పరిధిలోని కోనాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు 70 మంది విద్యార్థులు పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉంటుంది. ఉపాధ్యాయులు తరగతుల పిల్లలకు విద్యను బోధించి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించగలరా అనేది ప్రశ్నార్ధకంగా మారింది, ఇదిలా ఉండగా పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు బడి పిల్లలని, నూతనంగా నిర్మిస్తున్న గోడలకు నీళ్లు కొట్టిస్తూ పని పిల్లలుగా తీర్చిదిద్దుతున్నాడు, విద్యార్థులకు గత కొన్ని రోజులుగా సరైన విద్య అందకపోవడంతో వారు భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆ పాఠశాలను నవ తెలంగాణ శుక్రవారం సందర్శించగా అక్కడ ప్రధానోపాధ్యాయుడు చదువుకోవాల్సిన విద్యార్థులతో చీపురు కట్టలతో బాత్రూం క్లీన్ చేయిస్తూ, వాటర్‌కొట్టిస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నాడు, ఏంటని వివరణ కోరగా ఇప్పుడే పని చేస్తున్నారని సమాధానం ఇస్తూ దాటవేశారు.

రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి ప్రతిష్టాత్మకంగా చేపట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దాలని ప్రభుత్వా నిర్ణయాన్ని విద్యార్థుల బంగారు భవిష్యత్తును గాడిలో పెట్టాల్సిన ఉపాధ్యాయుడు దారి తప్పిస్తున్నాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎర్రగట్టు వెంకన్నకు ఘనంగా క్షీరాభిషేకం

సంబురంగా జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు- నేటితో ముగియనున్న ఎర్రగట్టు జాతర



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని కిట్స్‌క్రాసు రోడ్డు ఎర్రగట్టు వెంకన్న జాతర శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం అలివేలు మంగమ్మ పద్మావతి సమేత శ్రీనివాసుడికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి పి.కిషన్‌రావు, ఆలయ చైర్మెన్ చింతల లక్ష్మణ్‌యాదవ్‌ల పర్యవేక్షణలో ఆలయ పూజారులు వేదాంతం పార్థసారదాచార్యులు, ఆరుట్ల శ్రీధరాచార్యులు స్వామివారికి అభిషేకం అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిద ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆరెపల్లి సృజనశ్రావణ్, బూర శ్రీనివాస్‌గౌడ్, కంచర్ల త్యాగరాజు, దేశిని భరత్‌గౌడ్, కాల్వ శ్రీనివాస్‌యాదవ్, మడ్డి శ్రీనివాస్‌గౌడ్, ఆలయ సిబ్బంది సంజీవ్, రామక్రిష్ణ, సందీప్‌శర్మ, శ్రీనివాస్, పవన్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఎర్రగట్టు జాతర

ప్రతి సంవత్సరం హెూళీ పౌర్ణమితో ప్రారంభమై ఐదు రోజుల పాటు నిర్వహించే ఎర్రగట్టు వెంకన్న జాతర శ్రీవారి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. ఐదవ రోజు శనివారం అలివేల మంగమ్మ పద్మావతి సమేత శ్రీనివాస ఉత్సవమూర్తుల విగ్రహ ప్రతిమలు పెద్ద రథ చక్రాల బండి మీద హసన్‌పర్తికి, చిన్నరథచక్రాల బండి మీద భీమారానికి ఊరేగింపుగా ఆయా గ్రామాల ఆలయాలకు చేరుకోవడంతో ఎర్రగట్టు వెంకన్న జాతర ముగియనుంది.

ఘనంగా మహాన్నదానం

ప్రతి సంవత్సరం ఎర్రగట్టు వెంకన్న జాతర వేడుకలలో విశ్వక్ సేనా సేవా సమితి ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం విశ్వక్ సేనా సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వక్ సేనా సేవా సమితి కమిటీ సభ్యులు పావుశెట్టి వెంకటేశం, శీలం పృథ్విరాజు, సట్యారి సంతోష్‌కుమార్, పావుశెట్టి సాంబయ్య, తోట నాగరాజు, నంది శ్రీనివాస్; మూల దేవేందర్, నరోత్తంరెడ్డి, ఆలయ ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి





నవతెలంగాణ-కాజీపేట

లక్ష్యసాధన కొరకు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రేటర్ వరంగల్ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజాలి అన్నారు. కాజీపేట ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల నందు శుక్రవారం వీడ్కోలు వేడుకలు ప్రధానోపాధ్యా యులు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, ఎస్ఎంసి చైర్ పర్సన్ రమాదేవి హాజరయ్యా రు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు 10 జీపీఏ సాధించాలన్నారు. కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించి లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంధ్య, కుమారి, సమత, అనిత, విద్యావతి, అరుణ, రమణ, జ్యోతిలక్ష్మి, రామకష్ణ, ప్రమోద్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యాలను ఎంచుకొని, నిరంతరం కఠోర శ్రమ, సాధన చేస్తూ ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ కార్యక్రమాన్ని 9వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆలరించాయి. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, పిఎస్ హెచ్‌ఎం బాలగంగాధర రాజు, ఉపాధ్యాయ బందం లీలావతి, కరుణ, నాగలత, వినీలియో కల్పన, శంకర్ బాయి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : విద్యార్థులు లక్ష్య సాధన దిశగా ప్రయత్నం చేసి విజయం సాధించాలని పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం బి.రమేష్ అన్నారు. మండలంలోని సిద్దాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పనిచేసి పాఠశాలను నిర్వహించారు. చక్కటి బోధన ప్రణాళికలను రూపొందించి విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు న్యాయ నిర్ణేతలను ఎంతగానో ఆకట్టుకుంది. హెచ్ ఎంగా వర్ష, డీఈఓగా రేణుక వ్యవహరించి పాఠశాల నిర్వహణ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు.సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తోటి విద్యార్థులకు చక్కటి పా ఠాలను బోధించి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్ధన్నపేటలో శుక్రవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులు గా, అధికారులుగా తనదైన పాత్రను పోషిస్తూ, మంచి ప్రావీణ్యాన్ని సంపాదించారు. ప్రధానోపాధ్యాయులు గా కే మానస, డిఇఓగా ఎస్.సాయిచరణ్, మండల విద్యాశాఖ అధికారిగా టిపి. చరణ్ పోషించడం జరిగింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ స్థాయిలో పని చేసిన విద్యార్థులు తమ తమ భవిష్యత్ లో మంచిగా స్థిరపడాలని 'పాఠశాల ప్రధానో పాధ్యాయులు అడప సురేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

దేవాదుల నీటి జాడేది...?

అధికారుల తీరుతో అవస్థలు పడుతున్న రైతులు - కాలువలు బీటలు వారి ఎండిపోతున్న పంటలు చేలు



నవతెలంగాణ-సంగెం

ఎంతో ఆర్భాటంతో మంత్రులు,ఎమ్మెల్యేల వచ్చి దేవాదుల నీరు బొల్లికుంట ఫీడర్ నుండి మండలంలోని రామచంద్రపురం, ఆశాలపల్లి, గవిచర్ల, షాపూర్, తీగరాజుపల్లి మొదలగు 16 గ్రామాలకు 39 కాలువల ద్వారా నీరు అందించాలని, రైతుల శ్రేయస్సు కోసం నీరు అందిస్తామని ఎడ్లబండిపై సవారి చేసి ప్రారంభోత్సవాలు చేసి సంవత్సరం గడవకముందే నీరు రాక కాలువలు ఎండిపోయిన వైనం చూస్తే ఆర్భాటం ఎక్కువ ఆరాటం తక్కువ అన్నం చందంగా ఉంది రైతుల పరిస్థితి. నీటి చుక్క రాక దేవాదుల నీరు వస్తాయని యాసింగి పంటలు వేసిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఒకటి కాదు రెండు కాదు దాదాపు వందల ఎకరాల్లో సాగు చేసి నీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల పరిస్థితి దయనీయమానంగా మారిపోయింది. దేవాదుల నీరు ఎల్లవేళలా పంట చేలకు పారుతాయని రైతులు విలువ గల్ల భూములను సైతం కాలువల నిర్మాణం కోసం ధారాదత్తం చేశారు. కానీ నీళ్లు రానీ పరిస్థితులలో వారికి క్లిష్టమై రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి,పెట్టిన పెట్టుబడి రాక హీనమైన దశలో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి దేవాదుల నీటిని విడుదల చేయాలని మండలంలోని 16 గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను నింపాలి : ఇస్మాయిల్

ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) జిల్లా అధ్యక్షులు



ఇప్పటివరకు కూడా ఈ దేవాదుల ప్రాజెక్టు ద్వారా 39 కాలువలకు చుక్కనీరు రాలేదు. ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మాయమాటలు చెప్పి రైతాంగాన్ని మోసం చేసి పంటలన్నీ ఎండిపోయే దశలో ఉన్నాయి. పెట్టిన పెట్టుబడి చేతికి రాక నష్టాల్లో కూరుకు పోతున్నారు. కోట్ల కొద్ది రూపాయలు ఖర్చుపెట్టి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీరు వస్తాయని చెప్పిన అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం గాలికి వదిలేసి రైతాంగాన్ని మోసం స్తున్నారు.దేవాదుల ప్రాజెక్టు ద్వారా మండలంలోని 16 గ్రామాలకు చెరువులను నింపి రైతాంగాన్ని కాపాడాలి. లేనిపక్షంలో ఈ 16 గ్రామాలను రైతులను సమీకరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తాం.

శ్రద్ధగా ప్రయత్నిస్తే లక్ష్యాలను సాధించవచ్చు

వ్యక్తిత్వ వికాస నిపుణుడు గాలి నరేందర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

శ్రద్ధగా ప్రయత్నిస్తే లక్ష్యాలను సాధంచవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణుడు గాలి నరేందర్ అన్నారు. విద్యఫౌండేషన్, వరంగల్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెషిడెన్షియల్ పాఠశాల సుబ్బాయపల్లెలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నిజామాబాదు జిల్లాకు చెందిన మోటివేటర్ గాలి నరేందర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుడారు. చదువును భాధ్యతగా మలచుకోవాలని, ప్రతీ విద్యార్థి ఏ విషయం నేర్చుకోవాలి అన్నా కూడా భయం,అహంకారం,సోమరితనం,నిర్లక్ష్యం అనే నాలుగు లక్షణాలను వదిలిపెట్టాలని సూచించారు. అదే విధంగా శ్రద్ధగా ప్రయత్నం చేస్తే గొప్ప గొప్ప లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చన్నారు. తల్లి, తండ్రి, గురువులు మనకు ప్రత్యక్ష దైవాలని, వారి ఆశీస్సులతో విద్యార్థులు ఎల్లప్పుడూ ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి పరీక్ష శిబిరాన్ని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

గుడెప్పాడ్ గ్రామ ప్రజలు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని వినియోగించుకోవాలని ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి కోరారు.శుక్రవారం గ్రామంలోని పాఠశాలలో కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో 16రోజుల పాటు శిబిరం నిర్వహిస్తారని..దగ్గర చూపుకు వెంటనే అద్దాలు ఇస్తున్నారని, దూరం చూపునకు ఆర్డర్ పెట్టి ఇంటికే కంటి అద్దాలు పంపిస్తారని వివరించారు. కేంద్రంలో ఏమైనా సమస్యలుంటే వెంటనే తనకు తెలియజేయాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలీల, వార్డుసభ్యులు కరుణాకర్ రెడ్డి, బీరం శ్రీదేవి,వంగరి సమ్మయ్య , కార్యదర్శి క్రాంతి, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ మినీ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-కమలాపూర్

కన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని రాములపల్లి మినీ అంగన్వాడి సెంటర్ ను సర్పంచ్ పుల్లూరి రాంచందర్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ అంగన్వాడి సెంటర్ ను ఉపయోగించుకోవాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పేరాల సంపత్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు, ఎంపీటీసీ వీరమనేని భాస్కర్ రావు, ఉప సర్పంచ్ మాట్ల కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు మెంబర్లు సరోజన, రఘుపతి, పెరిక చక్రపాణి, వంటకాల కిషన్ రెడ్డి, బైరి భాస్కర్, కసరబోయిన రాజయ్య, పుల్లూరి శ్రీనివాస్ రావు, బిల్లా సమ్మిరెడ్డి, యాకూబ్ రెడ్డి, కసరబోయిన శ్రీనివాస్, వంటకాల మల్లారెడ్డి, వంటకాల వీరారెడ్డి, పెరుగు రాజయ్య, పిట్టల సారయ్య, సెంటర్ అంగన్వాడి టీచర్ బొంకూరి రజిత, కన్నూరు, భీంపల్లి అంగన్వాడి టీచర్లు కవిత, వరలక్ష్మి, స్వప్న, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చింతపట్ల మాలతి కోరారు.మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-1లో అంగన్వాడీ కార్యకర్త బొంపెల్లి రుక్మిణీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన ఏఎల్ఎంఎస్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నపిల్లలను బరువు, పొడవు నిర్ధారణ చేయించుకోవాలని, ప్రీస్కూల్ పిల్లలను తప్పకుండా అంగన్వాడికి స్కూల్ కు పంపించాలన్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా ఇస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహేంద్ర, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, ప్రీస్కూల్ పిల్లలు అంగన్వాడీ స్కూల్ ఆయా పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను కాపాడుకోవాలి

అంగన్వాడీ కేంద్రాలను ప్రతిఒక్కరూ కాపాడుకోవాలని ఏ బి తండా సర్పంచ్ మాలోతు ప్రమీల అన్నారు.గ్రామం లోని మినీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా గర్భిణులకు,బాలింతలకు,పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడారు.ప్రభుత్వం అందించే పాలు,గుడ్లు,పప్పులు, బియ్యం,బాలామృతం వంటి పోష్టికాహారం అందిస్తుందన్నారు. వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆంగన్‌వాడీ టీచర్లు రజిత, వనిత, సుమలత, అంగన్వాడీ ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

మాదిగ పరపతి సంఘం ఏర్పాటు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 21వ డివిజన్ లో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ మాదిగ పరపతి సంఘాన్ని స్థానిక కార్పొరేటర్ ఎండి పూర్కాన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరపతి సంఘాల ద్వారా ఆర్థిక అభివద్ధి సాధించాలని కోరారు. ప్రతి ఒక్కరూ వధా ఖర్చులు తగ్గించుకొని డబ్బులు పొదుపు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జూపాక అనిల్, రవీందర్, సదానందం, ప్రమీల, దశరథం, నర్సింగ రావు, ప్రమోద్, కుమార్, అజయ్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-కాజీపేట

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు తాటికొండ రాజయ్యను పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని కాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు నీలం రజినీ వేణు యాదవ్ అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను, సామాన్యులన వేధింపులకు గురిచేస్తున్న ఎమ్మెల్యే రాజయ్యను తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలి, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజా ప్రతినిధులకు, మహిళలకు, సామాన్య ప్రజానీకానికి రక్షణ లేదని, మహిళల పట్ల ఎమ్మెల్యే రాజయ్య అసభ్యకరంగా మాట్లాడటన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరొకసారి మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి మహిళా శక్తిని చూపుతామన్నారు.

క్రైస్తవులకు ఎమ్మెల్యే చల్లా అండదండలు



నవతెలంగాణ-పరకాల

పట్టణ క్రైస్తవులకు చర్చి నిర్మాణానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి శుక్రవారం చర్చి సంఘం బాధ్యులు బండారి సుగుణా కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా క్రైస్తవ సోదరులకు సిఎస్ఐ చర్చి నిర్మాణానికి ప్రత్యేక చొరవతో రూ.5లక్షల నిధులను కేటాయించి శుక్రవారం చర్చి ప్రతిష్టాపన కృషిచేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మారెడ్డి సేవలు పరకాలకు ఎంతో అవసరం అని అన్నారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ ఎమ్మెల్యే ధర్మ రెడ్డికి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అవార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ తో పాటు పాస్టర్లు, చర్చి సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధన కోసం ముందుకు సాగాలి

ప్రధానోపాధ్యాయులు శోభారాణి

నవతెలంగాణ-పాలకుర్తి

లక్ష్య సాధన కోసం విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగాలని పాలకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతండ కె ఎంపిపి పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు పి.వెంకట నర్సయ్య ,శేషగిరిరావు ,విజయరాణి, అనుల, కవిత, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం - పరిశుభ్రత అందరి బాధ్యత

నవతెలంగాణ-దేవరుప్పుల

గ్రామాల్లో పచ్చిదనం పరిశుభ్రత అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో శుక్రవారం పల్లె ప్రకృతి వనం, నర్సరీ,తెలంగాణ క్రీడా ప్రాంగణం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా సమయానికి నీరు పోసి రక్షించాలన్నారు. నర్సరీలో డిమాండ్‌కు అనుగునంగా మొక్కలను పెంచాలని అన్నారు. వచ్చే హరితహారం నాటికి మొక్కలు సిద్ధం చేయాలని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణం వినియోగంలోకి తేవాలన్నారు. అనంతరం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. అనంతరం నీర్మాల, ధారావత్ తండాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట డీఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ జి రామ్ రెడ్డి, అధికారులు ఉన్నారు.



ఘనంగా అరుణ్‌కుమార్-వైష్ణవిల రిసిప్షన్

నవతెలంగాణ-తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు- భారతి దంపతుల పెద్ద కుమారుడు సిద్ధబోయిన అరుణ్ కుమార్- వైష్ణవి వివాహం ఘనంగా జరిగింది. శుక్రవారం మేడారం ఎండోమెంట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విందుకు ప్రముఖులు ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, డిఆర్ఓ రమాదేవి, ఏటూరు నాగారం ఏఎస్పి సంకీర్త్, ఏటూర్ నాగారం ఐటిడిఏ ఏపీవో వసంత రావు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంకిడి బుచ్చయ్య, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణ ప్రసాద్, ఎంపీపీ గొంది వాణిశ్రీ, హనుమకొండ ఎల్ఐసి బ్రాంచ్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ చేల సత్యం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండగుల మల్లయ్య, ములుగు జిల్లా సాధన కమిటీ జేఏసీ అధ్యక్షులు బిక్షపతి గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్, పీఏసీఎస్ అధ్యక్షులు సంపత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి విజయ దేవేందర్, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ శోభారాణి, సమ్మక్క పూజారులు, సారలమ్మ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికురాలు గాదెపాక సుశీల కుమారుడు గాదెపాక ప్రశాంత్ ఇటీవల అకాల మరణం చెందడంతో మృతుడి కుటుంబ సభ్యులకు శుక్రవారం వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర సోమన్న యాదవ్, బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు చిలువేరు సంపత్ యాదవ్ ,బెల్లి యుగంధర్ యాదవ్ లు పరామర్శించి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదెపాక (సెక్రటరీ) యాకయ్య, గాదెపాక యాదగిరి, ఎడవెల్లి రమేష్, తదితరులు ఉన్నారు,

హాస్టల్‌ను ఐటీడీఏ పీఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-గోవిందరావుపేట.

మండలంలోని చల్వాయి గ్రామంలో గిరిజన సంక్షేమ పోస్ట్‌మెట్రిక్ బాలికల కళాశాల వసతి గృహాన్న శుక్రవారం ఐటిడిఏ పిఓ అంకిత్ విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా సిబ్బంది పని విధానాన్ని విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విద్యార్థుల కు సంబంధించిన రిజిస్టర్ హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. కిచెన్ ప్రాంతంలో ఆహారాన్ని వండడాన్ని పరిశీలించారు, చార్ట్‌లో మెను విచారించారు. మోడల్ స్కూల్-చల్వాయి, డిగ్రీ కళాశాల-పస్రాలో చదువుతున్న హాస్టల్‌లో ఉన్న ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థుల స్థానిక స్థలాలు, చదువుతున్న సమూహాలు, 10వ తరగతి వరకు చదివిన పాఠశాల, హాస్టల్‌లో రోజు



వారీ కార్యకలాపాలు తదితర వాటిపై ఆరా తీశారు. తాగునీటి వనరు, మిషన్ భగీరథ నీటి కనెక్షన్ లభ్యత, మార్గదర్శకాల ప్రకారం మెనూ అమలుపై వార్డెన్‌తో ఆరా తీశారు. భోజనశాల, వసతి గృహాలను పరిశీలించారు. వంటగది ప్రాంతం, వసతి గృహాలు టాయిలెట్ బ్లాకుల వద్ద పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థుల హాజరు నమోదును సరిగ్గా నిర్వహించాలని వార్డెన్‌ను ఆదేశించారు. అనంతరం చల్వాయి ఎస్టీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. పని చేస్తున్న మొత్తం సిబ్బంది, విద్యార్థుల హాజరుపై వార్డెన్ లింగయ్యను ఆరా తీశారు. కిచెన్ ప్రాంతంలో ఆహారం వండడాన్ని తనిఖీ చేశారు, మెనూ ప్రకారం వంట చేస్తున్నారా లేదా అని విచారించారు. డార్మిటరీలు , టాయిలెట్ బ్లాక్‌లను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సరఫరా తదితర వాటిపై ఆరా తీశారు. వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి మరమ్మతు చేయాలని ఆదేశించారు. అన్ని పనులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.

చట్టం ఎవరికి చుట్టం కాదు : ఏసీపీ శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-దేవరుప్పుల

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విషయంలో ఎవరిని ఉపేక్షించే లేదని చట్టం ఎవరికి చూట్టం కాదని వర్ధన్నపేట ఎసిపి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతకాలంగా మండలంలోని గోప్య నాయక్ తండ లో రెండు వర్గాలు వారి తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన భూమి సర్వే నెంబర్ 369/A4 లోని 12 గంటలు, సర్వే నంబర్ 415 లో 36 గుంటల భూమి తమకే రావాలని తగాదాలు పెట్టుకోవడం జరుగుతుందన్నారు. తగాదాలో గోప్య నాయక్ అనే వ్యక్తికి నలుగురు కుమారులు మంగ్య, దేవా, నరసింహ,లక్ష్మణ్ ఉండగా ఇందులో మంగ్య, దేవలకు భూమి పంపకాల్లో అన్యాయం జరిగిందని, వారని భూమి పైకి రాకుండా ఆటంకాలు సృష్టించడం జరుగుతుందని అన్నారు. ఇదే క్రమంలో గోపియా నాయక్ తండాకు చెందిన బానోతు ఉపేందర్ ఈ భూ పంచాయతీని అడ్డుగా పెట్టుకుని వారి అభ్యర్థులైన నరసింహ లక్ష్మణ్ కుటుంబ సభ్యులను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ భౌతిక దాడులు చేశారన్నారు. బానోత్ ఉపేందర్ అతని అనుచరులు వినోద్,రవి,నీరజ్, కిషన్ వ్యక్తులపై పలు మార్లు దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయన్నారు. ఉపేందర్‌పై దాదాపు 6 క్రిమినల్ కేసులలో నేరస్తులుగా ఉన్నాడని, ఇటీవల రౌడీ షీట్ కూడా తెరచామని అన్నారు. ఈ నెల1వతేదీన బానోత్ ఉపేందర్, బానోత్ లక్ష్మన్ కుటుంబ సభ్యులపై అకారణంగా దాడి చేయాగ ఉపెండర్ పై దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైందన్నారు. ఈ



కేసులో పోలీసులు అరెస్ట్ చేస్తారనే భయంతో ఉపేందర్ పరారీ లో వుండగా ఎస్సై రమేష్‌కు వచ్చిన సమాచారం మేరకు ఉపేందర్‌ను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి జనగామ కోర్టుకు తరలించే క్రమంలో మెడికల్ చెకప్ కోసం ఆసుపత్రి తీసుకెళ్లగా అతను , అతని మద్దతుదారుల సహాయంతో కుట్రపూరితంగా ఎస్ఐని కొట్టి గాయపరచాడని అన్నారు. ప్రజలు మీడియా వారిని నమ్మించి కేసు నుండి తప్పించుకునే ప్రయత్నం చేశాడన్నారు. ఈ ప్రయత్నాన్ని నిజమే అని నమ్మిన కొన్ని ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ఎస్ఐ నిజంగానే నేరస్థుడు ఉపేందర్ ను కొట్టినట్టుగా కొన్ని ఛానల్లో కథనాలు రావడం జరిగిందన్నారు. బానోతు ఉపేందర్ ని గతంలోనే పోలీసు వారు హెచ్చరించి ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా హెచ్చరిస్తూ ఎగ్జిక్యూటివ్ ముందు బైండ్ ఓవర్ చేసినట్టు తెలిపారు. ఎటువంటి వ్యక్తుల మాటలను నమ్మవద్దని అట్టి నేరస్తులను కంట్రోల్ చేయుటకు అవసరమైతే పిడి యాక్ట్ సైతం నమోదు చేస్తామని ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి సిఐ విశ్వేశర్,ఎస్సై రమేష్ నాయక్ ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్యాల సరిత పరుశరాములు సూచించారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీనారాయణ పురంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్యాధికారిణి పారిజాతంతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెల్లీ సోమయ్య, ఉప సర్పంచ్ బొడిగే ప్రదీప్ గౌడ్, హెచ్‌వి అంజలి, ఏఎన్ఎంలు వనజ, శోభ పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం సూరారం గ్రామంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని శాలువతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, గ్రామశాఖ బీసీ సెల్ ఉపాధ్యక్షులు దామరకుంట శ్రీనివాస్, గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు రమేష్ రెడ్డి, పాల్గొన్నారు

శ్రీనుబాబు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం లోని రాపల్లికోట గ్రామంలో గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొగ్గుల చంద్రయ్య కుమారుడి వివాహ వేడుకలు జరిగాయి. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మోతే పద్మ కుమార్తె ముక్కెర సురేష్ కుమార్తె కర్ణ వేదములకు హాజరై ఆశీర్వదించారు. అనంతరం ఎనకపల్లి గ్రామంలో ఇటీవల చనిపోయిన జాగరి పోశయ్య చనిపోగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండల యూత్ అధ్యక్షులు కటకంఅశోక్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు రవిచందర్ అసరా పిట్టల తిరుపతి కాటమన రాజయ్య, శంకరయ్య శివరాజ్, నవీన్ చంద్రయ్య, సమ్మయ్య, వెంకట, 'రెండు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే వర్ధంతి



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలను తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జెడ్పిటిసి జోరుక సదయ్య హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని స్త్రీల విద్యాభివద్ధికి కషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారినని కొనియాడారు. మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి, కొరికిషాల సర్పంచ్ రాములు, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు బండారి రామస్వామి మోడల్ స్కూల్ చైర్మన్ దేవు నూరి కుమార్, చంద్ర బోస్, సర్వర్, భద్రయ్య, సాంబయ్య, సురేందర్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం అనుసరణీయం

మహదేవపూర్ : సమాజం స్త్రీ వల్లే మారుతుందని విశ్వసించి ఆ లక్ష్యం కోసం జీవితాన్ని అర్పించిన సావిత్రిబాయి పూలే ఆదర్శం అనుసరణీయమని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద శుక్రవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సరాల క్రిందనే స్త్రీకి విద్య అవసరం పట్ల శ్రద్ధ వహించిన జ్యోతిబాయ్ పూలే అడుగుజాడల్లో నడిచిన సావిత్రిబాయి పూలే మహనీయురాలని అన్నారు. ఆర్ఐ సౌభాగ్య మాట్లాడుతూ విద్య వల్లనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.. గిరిజన వసతి గహం పర్యవేక్షకురాలు శారద మాట్లాడుతూ తల్లి విద్యావంతురాలు అయితే కుటుంబం గొప్పగా ఉంటుందని అన్నారు. బీఎస్పీ మండల అధ్యక్షులు ఆమాద్ ఖాన్ జిల్లా కన్వీనర్ ఆమీన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాట్రేవుల లచ్చయ్య తదితరులు ప్రసంగించారు. ఐసిడిఏ సూపర్వైజర్ శోభ, మంథని రవితేజ, మోతే సాంబయ్య, కేదారి ప్రవీణ్, కొలుగూరి శ్రీకాంత్ ,నల్లబూగ నాగరాజు, భాగ్యలక్ష్మి, శివరాణి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో

గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ నివాళులు అర్పించారు. దళిత ప్రజా సంఘాల నాయకులు పుష్ప గుచ్చాలతో మహనీయుల స్మరించారు. గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అని ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్ అన్నారు.బ పంచాయతీ పారిశుధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య మాట్లాడుతూ.. మహనీయులు పూలే,అంబేద్కర్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,దళిత ప్రజా సంఘాల నాయకులు కారెంగుల బాపురావు,మెరుగు శేఖర్,రెవెల్లి రాజశేఖర్,తోట మనోజ్, మెరుగు లక్ష్మణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది గరిగే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పూలేకు ఘన నివాళులు...

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ యువకులు చకినాల సంతోష్ ,మహేష్ ,చందు ,తేజ, మధుకర్, అభిషేక్, వీరయ్య ,దేవేందర్ ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు



ఆనందింగ ఆనస్వింద
నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్
7
శనివారం 11 మార్చి 2023



మహిళా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి









నవతెలంగాణ-హన్మకొండ

మహిళలకు విద్యా హక్కులు కోసం పోరాటం చేసిన ఉద్యమ కేరటం సావిత్రిబాయి అని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శుక్రవారం 31 వ డివిజన్ మహాత్మ జ్యోతిరావుపూలే నగర్ లో కంచర్ల కుమరస్వామి అధ్యక్షతన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంద సంపత్ గారు మాటాడుతూ సావిత్రిబాయి పూలే అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి 1848 మే 12న దేశంలో బహుజనులకు మ్మొట్టమ్మొదటి పాఠశాల ప్రారంభించారన్నారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె అని అన్నారు.

కేవలం 4 సంవత్సరాల్లోనే గ్రామీణ ప్రాంతాల్లో 20పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారన్నారు. 1848లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మ్మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, దళితుల, మహిళల విద్యా వ్యాప్తికి కషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమేనన్నారు. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారన్నారు. అలాగే సత్య శోదక్ సమాజ్ ను ప్రారంభించి, బాల్యవివాహలకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహలను జరిపి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆనాడు వచ్చిన ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేసి అదే వ్యాధి లో మరణించిన గొప్ప తల్లి అన్నారు. అలాంటి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి ఆశయసాధనకు పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ వారికి ఘనమైన నివాళులర్పిస్తున్నామన్నారు. దూడపాక రాజేందర్, చేరిపెళ్లి కుమరస్వామి, జెడా రమేష్, నేతగాని భారతి, పోట్లపెళ్లి రాజు, శివరాత్రి రాజక్క, ఓర్సు నవ్య, స్రవంతి, మని, శ్రవణ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో...

మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే త్యాగం గొప్పదని ఐద్వా హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి సాంబరాజు శ్వేతా అన్నారు. శుక్రవారం అదాలత్ అమరవీరుల స్తూపం వద్ద సావిత్రి బాయ్ పూలే వర్దంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజ ానికి, దేశానికి అందించిన సేవలు మరవలేనివి అన్నారు. భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా మహిళల కు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రజలు,స్త్రీల విద్యా కోసం అహర్నిషలు పాటుపడిన మహెూనన్నతురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అలాగే ఇప్పుడున్న పాలకులు మహిళలకు విద్యను అందించడంలో హక్కులు కల్పించడం లో విఫలం చెందయన్నారు. కాబట్టి వారి ఆశయాల కోసాగించడం కోసం మహిళలు గా మనందరం కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, ఇందిరమ్మ, మాధవి, నాంక్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పై మడమ తిప్పని పోరాటమే ఆమె ధీరత్వము అని డీవైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయ్ పూలే 126వ వర్ధంతి సందర్భంగా 49వ డివిజన్ లోని అంబెద్కర్ విజ్ఞాన కేంద్రంలో హన్మకొండ సౌత్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకలిగొన్న వారికి కడుపు నింపడమే ఆమె ఆరాటం, సమాజంలో అసమానతలు తొలగించడమే ఆమె లక్ష్యం. అక్షర సమాజం ద్వారా సమాజ అభ్యున్నతే ఆమె జీవిత ధ్యేయం. ఆమె శ్రీమతి సావిత్రిబాయి పూలే అన్నారు. అట్టడుగు వర్గాల, మహిళల హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను దిక్కరించిన భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి అణగారిన వర్గాల మాతమూర్తి శ్రీమతి సావిత్రి బాయి పూలే అన్నారు.

విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని బలీయంగా నమ్మి దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది. పితస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి, కుల వ్యవస్థ పునాదులను పెకలించి శూద్రులు, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాడటం సామాజిక బాధ్యతగా స్వీకరించిన ధీశాలి అని తెలిపారు. ఒకపక్క విద్యాబోధన చేయడమే కాక సామాజిక సేవలో ముందుండేది అన్నారు. తన సామాజిక లక్ష్యసాధన కోసం జీవితాంతం నడిచిందని, అణగారిన, దళితుల, స్త్రీల అభ్యున్నతి కోసం కషి చేసి తన జీవితాన్ని తర్వాత తరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జంపన్న, సప్పిడి మనోహర్, అల్లే అనిల్, చామంతి, శివాణి, రాములు, శ్రావణి, యేసు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : స్త్రీల హక్కుల కోసం పోరాడిన యోధురాలు సావిత్రిబాయి పూలే అని కెవిపిఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా మడికొండ ఎంఎన్ నగర్, సోమిడి లో సావిత్రిబాయి పూలే వర్ధంతి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓరుగంటి సాంబయ్య హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1831 జనవరి 3 నా సావిత్రిబాయి పూలే జన్మించి, జీవితాంతం సమాజంలోని లింగ వివక్షత, మహిళలకు విద్య హక్కుకై పోరాడిన యోధురాలు అన్నారు. సావిత్రి పూలే ఆశయ సాధన కొరకు సమాజంలో ఎదురవుతున్న మహిళల ఇబ్బందులను, పరిష్కరనికి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు అశోక్, గద్దల బద్రి, మస్తాన్, స్వామి, మంగ, పోశయ్య, సక్కుబాయి, జ్యోతి, సఫియా, కారుణ్య, అరుణ, కవిత, సులోచన, ఆగయ్య బన్నీ పూలమ్మ, ప్రజాసంఘాల నాయకులు తొట్టె మల్లేశం, జంపాల రమేష్, గాడిపెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల కొరకు పోరాడిన సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని మండల కార్యదర్శి మచ్చ లలిత అన్నారు.కాజీపేట ఫాతిమా నగర్ సిద్ధార్థ నగర్ లో ఐద్వా కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సభ మండల అధ్యక్షులు యజ్ఞం స్రవంతి అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లలిత హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీల హక్కుల కోసం పోరాడిన యూదురాలు,1831 జనవరి 3నా జన్మించిన సావిత్రిబాయి పూలే జీవితాంతం సమాజంలోని లింగ వివక్షతకు వ్యతిరేకంగా, మహిళలకు శాస్త్రీయ విద్యపై పోరాడిన యోధురాలన్నారు. పూణేలో మూడు పాఠశాలలు స్థాపించి స్త్రీలకు విద్య నేర్పించిన భారత దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలని, సావిత్రిబాయి స్ఫూర్తితో రాబోవు కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడాలని. పోరాటాలకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, పోరాటాలకు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల నాయకులు కొట్టే రజిత, సునీత యాదవ్, ఇమ్మడి రాజేశ్వరి, రాధిక, కొయ్యడ అరుణ, సింగారపు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : అణగారిన వర్గాల చైతన్యం కోసం, మహిళా ఉపాధ్యాయురాలుగా, సామాజిక విప్లవకారిణిగా, బహుముఖ పాత్ర పోషించి దేశ చరిత్రలో నూతన అధ్యయనాన్ని లిఖించిన సావిత్రిబాయి పూలే జీవితం మహిళలకు ఆదర్శనీయమని నరేంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం కుంట రవి కుమార్ అన్నారు. కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రవికుమార్ మాట్లాడుతూ మహిళలపై వివక్షత, మూఢనమ్మకాలపై తన జీవితమంతా పోరాటం చేసిన సామాజిక ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజయ్ బాబు, సునీత, దేవి, సుధ బిందు, సరిత, శ్రీవాణి, సరిత, కళావతి, సుజాత, సదాలక్ష్మి, లతా, వనజ, రమణి, స్వప్న పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో...

బహుజన సమాజ్ పార్టీ వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్ సోమలక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మీ మాట్లాడుతూ విద్య ద్వారానే మహిళలకు విముక్తి కలుగుతుందని నమ్మిన సావిత్రిబాయి తన భర్త సహకారంతో పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిందని అన్నారు. కుల వ్యవస్థకు పితస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల, అస్పృశ్యుల, మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో కందగట్ల దేవిక, కందగట్ల శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మహిళలందరికీ విద్య అందించాలనే సంకల్పంతో, మహిళల అభ్యున్నతి కోసం పోరాడిన యోధురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కెవిపిఎస్ మండల కార్యదర్శి మామిడి రమేష్, ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. మండల కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో, పత్తిపాక గ్రామంలో ఏ బి ఎస్ ఎఫ్, బి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బానోతు జశ్వంత్, ప్రత్యూష, అరికిళ్ల సంపత్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ గౌరవ సలహాదారు పెరుమాండ్ల సురేష్, మాజీ అధ్యక్షులు బోగంసాంబరాజు, బి ఎస్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మగ్గం సుమన్, మహిళా సంఘం నాయకులు జయ,రమ, అచల, రాధ, అనిత, కోమల పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో భారత మాత సావిత్రి భాయ్ పూలే 126 వ వర్ధంతి తెలంగాణ తల్లి విగ్రహం , ఛత్రపతి శివాజీ మహారాజ్ రోడ్ దగ్గర ఘనంగా నిర్వహించాడు జరిగింది . సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి సావిత్రి భాయి ఆశయాలను కొనసాగిస్తాం అని నినాదాలు ఇచ్చారు . న్యూ లయోలా హై స్కూల్ లో సావిత్రిబాయిపూలే వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాలుగోన్నారు. ఈ దేశంలో మహిళలకి (స్త్రీ లందరికి) విద్య, స్వతంత్రంగా జీవించే హక్కులను, ఒక్క పూలే, అంబెద్కర్ లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా వచ్చాయి. రాజ్యాంగం వల్ల వచ్చాయి, కానీ అది మర్చిపోయారు, అగ్రవర్ణ స్త్రీలకి కూడా స్వేచ్ఛ, సమానత్వం, కల్పించింది మన, రాజ్యాంగం, వర్ధిలాలి భారత రాజ్యాంగం , అంబెద్కర్ పూలే కషివల్లే మనం ఈ స్థానంలో ఉన్నామని చెప్పారు .

ఈ కార్యక్రమంలో తాడిశెట్టి క్రాంతి కుమార్ హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్ , టి.రాజేశ్వర్‌రావు , తాడిశెట్టి కార్తీక్ అభయహస్త ఫౌండేషన్ చైర్మన్,జూకంటి రవీందర్ తాపీ మేస్త్రి సంఘము జిల్లా అధ్యక్షులు),పోచయ్య అంబేద్కరిస్టు సంఘము జిల్లా నాయకులు ఎం.శ్రీకాంత్, ప్రభాకర్,ముక్తార్,నబి, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : సావిత్రి బాయి పూలే ఆశయసాధనకై పోరాటాలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గుజ్జుల ఉమా అన్నారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు గుజ్జుల ఉమా మాట్లాడారు. మనువాదం మెజారిటీ ప్రజలకు చదువులు నిషేదించిందని వేల యేండ్ల వెనుకబాటు తనానికి కారణమైతే నేటి ఈ నాగరిక సమాజానికి అక్షర దివిటి అందించిన సామాజిక విప్లవ మాతమూర్తి సావిత్రి భాయి పూలే అన్నారు. దేశంలో మెజారిటీ ప్రజలను అణిచి ఉంచడానికి అజ్ఞానంలో ఉంచడానికి చదువును నిషేధించిందని ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దటానికి మెజారిటీ ప్రజలకు చదువు నేర్పడానికి తుదిశ్వాస వరకు కషిచేసిన సావిత్రిబాయి పూలే ను సమాజమంతా స్మరించుకోవాల్సి ఉందన్నారు పేదలకి సామాజిక సేవ చేయడం పేదల జీవితాల్లో మమేకం కావడం ఆమె ప్రత్యేకత అని చెప్పారు,నాడు సావిత్రిబాయి పూలే అస్పృశ్యులు మహిళల చదువు పైన ప్రత్యేక దష్టి పెట్టిందన్నారు.

ఆమె ఆశయాలకు తిలోదకాలిస్తూ నేటి కేంద్ర బిజెపి సర్కార్ నూతన విద్యా విధానం పేరుతో దళితులు పేదలను ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలు చేస్తుందన్నారు.ఆ ముసుగులో మనువాదం ప్రవేశపెడుతుందన్నారు ఆర్ఎస్ఎస్ మనువాదులు పేపర్ మీద గీసిన బొమ్మ మాత్రమే సరస్వతి అయితే, ఈ దేశ ప్రజలకు చదువు నేర్పిన అమ్మ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే తుది శ్వాస విడిచే సమయములో ప్లేగు వ్యాధి సోకిన వారికి వైద్య సేవలందిస్తూ అదే వ్యాధి ఆమె కు సోకి మరణించారని చెప్పారు ఆమె స్ఫూర్తితో నేటితరం ప్రజాసేవకు అంకితం కావాలన్నారు, ఈ కార్యక్రమం లో ఐద్వా పట్టణ కార్యదర్శి వజ్జంతి విజయ, పట్టణ నాయకులు ఉదయగిరి నాగమణి, జెట్టి విజయలక్ష్మి, తోటకూరి రజిత, కొయ్యల రమ, రచన, పైస రాద తదితరులు పాల్గొన్నారు.

పరకాల : భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత స్వర్గీయ సావిత్రి బాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. స్వర్గీయ.సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం వందేళ్ల క్రిందటనే పోరాడిన మహనీయురాలని, మహిళలకు చదువు యొక్క ప్రాధాన్యతను వివరించి, మహిళలను చైతన్యపరచిన గొప్ప వ్యక్తి అని, సావిత్రి బాయి పూలే ఆశయసాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, పరకాల మునిసిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, పిఎసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి,మునిసిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్, అడప రాము, బండి రాణి సదానందం, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి, పాలకుర్తి గోపి, ఎకు రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









అధిక సాంద్రత ఏది? సబ్సిడీ డబ్బులు యాడ ?

నవతెలంగాణ-సంగెం

అధిక సాంద్రత పత్తి సాగు చేస్తే రైతులకు ఎకరాకు ఐదు పత్తివిత్తనాల ప్యాకెట్ల ధర, విత్తనాలు నాటిన కూల్లు ఇస్తామని వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించినట్లుగా ఇప్పటివరకు ఎలాంటి సబ్సిడీ రైతులకు చెందలేదని, దిగుబడి కూడా రాలేదని, వెంటనే అధిక సాంద్రత పత్తి సాగు చేసిన రైతులకు డబ్బులు చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మండలంలో కార్పొరేట్ కంపెనీలు చెప్పిన మాయమాటలతో పరిశోధనల పేరిట మండలంలో110 ఎకరాల విస్తీర్ణంలో అధిక సాంద్రత పత్తి సాగు చేశారు. 66 మంది రైతులు నూజివీడు కంపెనీ ద్వారా ప్రభుత్వం చెప్పిన,వ్యవసాయ అధికారులు చెప్పిన మాటలను నమ్మి మోసపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు. పత్తి విత్తనాలకు, నాటిన వ్యయం డబ్బులు చెల్లిస్తామని వ్యవసాయ అధికారులు చెప్పినప్పటికీ ఇప్పటికీ ఎలాంటి డబ్బులు అందలేదు.ఒక ఎకరాకు అధిక సాంద్రత పద్ధతితో ఐదు ప్యాకెట్లు నాటాలని నాటిన కూళ్ళ కూలి పైసలు కూడా ప్రభుత్వ చెల్లిస్తదని రైతులకు చెప్పడంతో అటు నూజీవీడు విత్తనాలను కొనుగోలు చేసి పత్తి సీజన్లో నాటినారు. కానీ ఇప్పటివరకు కూడా ఏ ఒక్క రైతుకు కూడా అట్టి ప్యాకెట్ల పైసలు కానీ, నాటిన విత్తనాల కూలీల పైసలు కానీ, ఏ ఒక్క రైతు కూడా చెల్లించలేదు.అధిక దిగు బడి వస్తదని నూజీవీడు విత్తనాలు నాటాలని రైతులను మోసం చేస్తూ, కంపెనీతో కుమ్మక్కై రైతులను నట్టేట ముంచారని రైతులు ఆరోపించారు. ఒక ఎకరాకు ఒకటి గాని, రెండు బస్తాలు విత్తనాలు నాటుతారు, కానీ ప్రభుత్వం అధిక సాంద్రత పేరుతో ఐదు ప్యాకెట్లు కొనుగోలు చేయాలని, డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తదని రైతులకు మాయా మాటలు చెప్పి, కంపెనీకి మేలు చేసినారని ఆరోపించారు.

రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలి : గోనె రాంచందర్, ఏఐకేఎఫ్ మండల అధ్యక్షులు



అధిక సాంద్రత పద్ధతి సాగు చేసిన రైతులకు, వ్యవసాయ అధికారులు చెప్పిన ప్రకారంగా అకౌంట్లో డబ్బులు చెల్లింపచేసే బాధ్యత అధికారుల మీద, ప్రభుత్వ యంత్రాంగం మీద ఉన్నదని అన్నారు.పత్తి సీజన్ కూడా అయిపోయింది.ఇప్పటివరకు కూడా ఏ ఒక్క రైతుకు కూడా సబ్సిడీ డబ్బులు చెల్లించలేదు. వెంటనే చెల్లించకుంటే రైతులందరి సమీకరించి ఉద్యమాలు చేస్తాం.ఈ ఉద్యమాలకు ప్రభుత్వం,వ్యవసాయ శాఖ అధికారులు బాధ్యత వహించాలి.

రైతుల వివరాలను కమీషనర్ కు పంపించాం : చట్ల యాకయ్య మండల వ్యవసాయశాఖ అధికారి

మండలంలో వివిధ గ్రామాలలో సాగుచేసిన అధిక సాంద్రత పత్తి సాగు రైతుల వివరాలను ఏఈఓల ద్వారా సేకరించి, వాటికి సంబంధించిన బిల్లులను జెడిఎ ద్వారా వ్యవసాయ శాఖ కమిషనర్ కు పంపడం జరిగింది.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన బొబ్బా ఉపేందర్, డాక్య తండాకు చెందిన భూక్య కిషన్ లు అనారోగ్యానికి గురి కాగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ భూక్య భారతీ, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్‌ల చేతుల మీదుగా శుక్రవారం బాధితులకు అందించారు. బొబ్బ ఉపేందర్‌కు రూ.54 వేలు, భూక్య కిషన్ రూ.33 వేలు మంజూరు చేసిన సియం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా కు కతజ్ఞతలు తెలిపారు. చెక్కు అందజేసిన వారిలో సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు భూక్య మోతిలాల్, బిఆర్ఎస్ నాయకులు మీగడ శ్రీనివాస్,నూనావత్ నరసింహ, బీరవెల్లి లక్ష్మారెడ్డి, ఐ.రమేష్,నాగయ్య, పి. శ్రీనివాస్,అశోక్, చంటి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



బయ్యారంలో ప్రైవేటు ఉక్కును అంగీకరించబోము

సీపీఐఎంఎల్ ఎన్‌డీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

నవతెలంగాణ-బయ్యారం

అపారమైన ఖనిజ సంపద ఉన్న బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని విభజన చట్టం ద్వారా యిచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని, దీనిని సాకుగా చూపి కేసీఆర్ ప్రభుత్వం బయ్యారం ఉక్కును ప్రయివేటు కంపెనీ జిందాల్ కు కట్ట బెట్టటానికి కుట్ర చేస్తున్నదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ప్రయివేటు ఉక్కు పరిశ్రమ పెట్టటం వలన ప్రజలకు ఎలాంటి ప్రయో జనం ఉండబోదని ఆయన అన్నారు. శుక్రవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బయ్యారంలో ప్రదర్శన జరిపి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి ఐలయ్య ప్రసంగిస్తూ షెడ్యూల్డ్ ఏరియాలో ప్రయివేటు కంపెనీ ఎలా పరిశ్రమ పెడుతుందని ప్రశ్నించారు. వాళ్ళు బయట ఇర్పాటు చేసుకొనే పరిశ్రమ కోసం ఇక్కడి ఖనిజాన్ని కేటాయించటం వలన ప్రజలకు కలిగే ఉపయోగమేమీ లేదన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ లాంటి పథకాలకు లక్షల కోట్లు ఖర్చు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం 30వేల కోట్లతో బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. అత్యంత లాభాలు ఆర్జించి ప్రభుత్వ రెవెన్యూను పెంచే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా జిందాల్ కంపెనీకి యివ్వచూడటంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ బయ్యారం ఉక్కు పరిశ్రమ పై దోబూచులాడుతున్నాయని అన్నారు.

కేంద్రం పరిశ్రమ పెట్టటానికి ముందుకు రాకపోతే రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమను ఏర్పాటు చేయాలని, కేంద్రాన్ని సాకుగా చూపి ప్రయివేటు కంపెనీలకు కట్టబెడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. బయ్యారం ఉక్కుపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని, దొంగదీక్షలుమాని ప్రభుత్వ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం బయ్యారం ఉక్కును ప్రయివేటు కంపెనీలకిచ్చే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని మండల తహశీల్దార్ కు మెమోరాండం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీ మైదాన మండల కార్యదర్శి మాధంశెట్టి నాగేశ్వర రావు, పివైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య, మండల కార్యదర్శి బానోత్ నర్సింహ, తొగరు కొమరయ్య, ట్రైబ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏపూరి వీరభద్రం, నూతకక్కి భూషణ్ రావు, జవ్వాజి బాలయ్య, కోనూరి యుగందర్, భూక్యా రాము పాల్గొన్నారు.

మండపంలోనే వివాహ ధ్రువీకరణ పత్రం అందజేత

నవతెలంగాణ-పెద్దవంగర



వివాహ ధ్రువీకరణ పత్రాల జారీలో మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలం, గంట్ల కుంట జీపీ నూతన పరవడికి శ్రీకారం చుట్టింది. శుక్రవారం కల్యాణ మండపంలోనే పంచాయతీ కార్యదర్శి గూబ అశోక్ నూతన వధూవరులకు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన గుండెబోయిన అరుణ-బండి అనిల్ దంపతుల వివాహం శుక్రవారం ఉదయం జరిగింది. దంపతులు వివాహ ధవీకరణ పత్రం కోసం గత రెండురోజుల క్రితమే, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. సర్పంచ్ చింతల భాస్కర్‌రావు, కార్యదర్శి అశోక్ వివాహ నమోదుపై విస్తృత ప్రచారం జరగాలంటే తక్షణమే ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేయాలని నిర్ణయించారు. అనుకున్నదే తడువుగ శుక్రవారం ఉదయం వివాహ తంతు పూర్తయిన వెంటనే కార్యదర్శి గ్రామ పెద్దలతో కలిసి కల్యాణ మండపంలోకి వచ్చి, బంధు మిత్రుల సమక్షంలోనే వధూవరుల నుంచి రిజిస్ట్రేషన్ రికార్డులో సంతకాలు తీసుకొని, అక్కడికక్కడే వివాహ నమోదు పత్రాన్ని జారీ చేశారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-పెద్దవంగర



సమాజంలోని ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ గాజుల శోభప్రసాద్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. శుక్రవారం మండలంలోని కొరిపల్లి గ్రామాలో మహిళలకు పోషక పదార్థాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు క్రమంతప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదల కోసం పౌష్టికాహారం అందించాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మహిళ చైతన్యంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలకు డిజిటల్ బరువు కొలిచే యంత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఎర్ర సబిత, అంగన్వాడి టీచర్ అండాలు, నజీమా సుల్తానా, ఆశా కార్యకర్త పుష్ప పాల్గొన్నారు.